# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 70 | సోమవారం 10-03-2025 | పేజీలు : 12 | వెల-6


## పంచాయతీరాజ్ ప్రక్షాళన!

**వ్యవస్థలన్నీ ఒకే గొడుగు కిందకు.. మొదటిసారిగా సంస్కరణల బాట**
**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ**
**ఉద్యోగ సంఘాలు, భాగస్వాములతో చర్చలు**

పంచాయతీరాజ్ శాఖ ప్రక్షాళనకు మొదటి అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఆ శాఖను సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆ శాఖకు సంబంధించిన వ్యవస్థలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి గ్రామీణులకు విస్తృతంగా సేవలందించాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ నిపుణులతో సంప్రదించిన ఉపముఖ్యమంత్రి.. అన్నిటినీ ఒక చోటకు తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 22న డివిజినల్ అభివృద్ధి అధికారులు (డీఎల్‌డీవోలు), మండల పరిషత్ అభివృద్ధి

మిగతా2లో



## అభ్యర్థిత్వం అనూహ్యం

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి, శంకర్‌నాయక్
ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం
ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు
అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు
అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు
ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే అవకాశం!
అద్దంకి దయాకర్‌కు ఎట్టకేలకు దక్కిన చాన్స్
శంకర్‌నాయక్‌కు సీనియర్ నేతలందరి మద్దతు
అంతా సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన వారే!
నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 పార్టీలూ అనూహ్యంగా అభ్యర్థిత్వాలను ప్రకటించాయి! కాంగ్రెస్ తన అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్‌లను ప్రకటించింది! ఇక, ఎప్పటి నుంచో అధ్యక్షా.. అనాలని కోరుకుంటున్న దాసోజు శ్రవణ్‌ను బీఆర్ఎస్ ఎంపిక చేసింది! మిత్రపక్షం సీపీఐకి కాంగ్రెస్ ఇచ్చిన సీటులో నెల్లికంటి సత్యం పేరును ఖరారు చేసింది. ఈసారి విశేషం ఏమిటంటే.. నల్లగొండ జిల్లా జాక్‌పాట్ కొట్టడం! ఆ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్సీలు కాబోతుండడం..!

మిగతా2లో

## కప్పం కట్టాల్సిందే!

**రామాయపట్నం నిర్మాణ సంస్థకు**
**ఎమ్మెల్యే ఇంటూరి హుకుం**
**సంస్థ ససేమిరా అనడంతో విశ్వరూపం**
**పోర్టు పనుల కోసం కంకర, ఇసుక**
**తీసుకెళ్తున్న లారీల అడ్డగింత**
**తప్పుడు కేసులు పెట్టించి వేధింపులు**
**ట్రిప్పునకు వెయ్యి ఇవ్వాలనీ డిమాండ్**
**సీఎంవోకు చేరిన ఎమ్మెల్యే వ్యవహారం**
**ఆదేశాలిచ్చాకా ఆగని ఎమ్మెల్యే దందా!**

రాష్టానికి కొత్త పెట్టుబడిదారులను తీసుకొచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. గత ప్రభుత్వ నిర్వాకంతో కుదేలైన రాష్టాన్ని భారీ పెట్టుబడులతో తిరిగి గాడిలో పెట్టేందుకు అహరహం పాటుపడుతోంది. కానీ ప్రభుత్వ సంకల్పాన్ని భగ్నం చేసే చర్యలకు ఆయన పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే పాల్పడితే ఏమనాలి? ఏకంగా కప్పం కడితేనే కుదురుతుందంటూ నిర్మాణ పనులకు అడ్డం పడితే దానిని బరితెగింపు కాక మరేమనాలి? రామాయపట్నంలో ప్రస్తుతం జరుగుతున్న దందా ఇదే!






### ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి...

## మానవ అవశేషాల గుర్తింపు

ఎస్ఎల్బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యల్లో నేడు పురోగతి కనిపించింది. టన్నెల్ కూలిపోయిన ప్రదేశం వద్ద మానవ అవశేషాలను గుర్తించారు. సొరంగంలో మరింత లోపలికి వెళ్లేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నిస్తోంది. అయితే, టన్నెల్ లో ఇరుక్కుపోయిన బోరింగ్ మెషీన్ భాగాలు సహాయక చర్యలకు ప్రతిబంధకంగా మారాయి. దాంతో, గ్యాస్ కట్టర్లతో మెషీన్ భాగాలు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కేరళ నుంచి ప్రత్యేకంగా హెలికాప్టర్లలో తీసుకువచ్చిన కడావర్ డాగ్స్ టీమ్ మానవ అవశేషాలను గుర్తించడంలో కీలక పాత్ర పోషించింది.



**గత నెలలో ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఘోర ప్రమాదం**
**సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది సిబ్బంది**
**కొనసాగుతున్న సహాయక చర్యలు**
**కేరళ డాగ్స్ రాకతో రెస్క్యూ ఆపరేషన్ లో పురోగతి**

## సిరియాలో అల్లర్లు..

### ప్రతీకార హత్యల్లో 1000 మందికిపైగా మృతి

**సిరియాలో గురువారం ప్రారంభమైన అల్లర్లు**
**పదవీచ్యుత అధ్యక్షుడు బషర్ అసద్ మద్దతుదారులు,**
**ప్రభుత్వ బలగాలకు మధ్య భీకర పోరు**
**745 మంది అమాయక పౌరులు బలైనట్టు చెప్పిన**
**బ్రిటన్ మానవ హక్కుల సంస్థ**



సిరియా భద్రతా దళాలు.. పదవీచ్యుత అధ్యక్షుడు బషర్ అసద్ మద్దతుదారులకు మధ్య రెండ్రోజులుగా జరుగుతున్న ఘర్షణలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రతీకార హత్యల్లో 1000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 14 ఏళ్ల క్రితం మొదలైన సిరియా ఘర్షణల్లో ఇంత భారీ స్థాయిలో హింస చెలరేగడం ఇదే తొలిసారి. ఈ ఘర్షణల్లో 745 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్టు బ్రిటన్‌కు చెందిన 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' పేర్కొంది. వీరిలో ఎక్కువమంది కాల్పుల్లో మరణించినట్టు తెలిపింది. 125 మంది ప్రభుత్వ భద్రతా బలగాల సభ్యులు, అసద్‌తో అనుబంధ సాయుధ గ్రూపులకు చెందిన 148 మంది ఉగ్రవాదులు మరణించినట్టు పేర్కొంది. లటాకియా నగరం చుట్టూ ఉన్న పెద్ద ప్రాంతాల్లో విద్యుత్తు, తాగునీరు నిలిచిపోయినట్టు వివరించింది.

### మెన్ ఇన్ బ్లూ... మీ ఆట అద్భుతం

### టీమిండియా విక్టరీపై చంద్రబాబు, లోకేశ్ స్పందన

**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా**
**ఫైనల్లో న్యూజిలాండ్ పై 4 వికెట్లతో విజయం**
**టీమిండియాపై అభినందనల వర్షం**




పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 నేటితో ముగిసింది. ఇవాళ జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత్ 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ను మట్టికరిపించింది. తద్వారా టైటిల్ కైవసం చేసుకుంది. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "మన మెన్ ఇన్ బ్లూ టీమ్ సాధించిన అద్భుత విజయం పట్ల దేశ ప్రజలందరితో కలిసి నేను కూడా హర్షిస్తున్నాను. టీమిండియా తన అసామాన్య ప్రదర్శనతో న్యూజిలాండ్ ను ఓడించి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని చేజిక్కించుకుని మరోమారు మనందరినీ గర్వించేలా చేసింది. హార్డ్ వర్క్, అంకితభావంతో అద్భుతమైన విజయం సాధించినందుకు టీమిండియాకు శుభాభినందనలు" అంటూ చంద్రబాబు తన ప్రకటనలో పేర్కొన్నారు. "ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో దిగ్విజయం సాధించి ఛాంపియన్స్ గా నిలిచిన టీమిండియాకు కంగ్రాచ్యులేషన్స్. మన మెన్ ఇన్ బ్లూ కుర్రాళ్లు దుబాయ్ లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్ ను ఓడించడం ద్వారా తమ సంకల్పం, నైపుణ్యం, ఆధిపత్యాన్ని ఘనంగా చాటారు. దూకుడైన ఆటతీరుతో కెప్టెన్ రోహిత్ శర్మ శుభారంభం అందించి జట్టును ముందుండి నడిపించాడు. తద్వారా చారిత్రక విజయానికి బాటలు వేశాడు" అంటూ లోకేశ్ కొనియాడారు.

# కప్పం కట్టాల్సిందే!

వైసీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా నడిచిన దందా.. ఇప్పుడు రామాయపట్నం పోర్టు నిర్మాణ పనుల్లోనూ అదే తరహా దందాకు తెర లేచింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు(టీడీపీ) స్వయంగా ఈ దందాకు తెర తీసినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం అసలేం జరిగిందంటే.. పోర్టు నిర్మాణ పనుల్లో తనకు వాటా ఇవ్వాలని ఇంటూరి తొలుత డిమాండ్ చేశారు. కానీ ఆయన డిమాండ్ చేసిన రీతిలో వాటా ఇచ్చేందుకు, ఇతరత్రా కప్పం కట్టేందుకు కాంట్రాక్టు సంస్థ ససేమిరా అంది. దీంతో ఇంటూరి తన ప్రతాపం చూపడం మొదలెట్టారు. భయపెట్టి అయినా సరే కాంట్రాక్టు సంస్థను దారికి తెచ్చుకునే లక్ష్యంతో ఏకంగా 'దారి' కాశారు. నిర్మాణ పనుల కోసం కంకర, ఇసుక తెస్తున్న లారీలకు అడ్డం పడ్డారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ వెళ్లకుండా చేయడం ద్వారా నిర్మాణ సంస్థను తన దారికి తెచ్చుకోవాలన్నది ఆయన లక్ష్యం. ఎలాగైనా తనకు కప్పం కట్టేలా ఒప్పించడమే ఆయన చర్యల అసలు ఉద్దేశం.

**కాదంటే బండికి వెయ్యి...** నిర్మాణ పనుల్లో వాటా డిమాండ్‌తో మొదలైన ఇంటూరి అరాచకం.. ఆ తర్వాత కంకర, ఇసుక తోలకం పనులను పూర్తిగా తనకే అప్పగించాలనే దాకా వెళ్లినట్లు తెలుస్తోంది. కాదంటే ఒక్కో లారీ ట్రిప్పునకు వెయ్యి రూపాయల చొప్పున తనకు చెల్లించాలని బెదిరించినట్లు సమాచారం. అందుకు నిర్మాణ సంస్థ అంగీకరించకపోవడంతో.. ఇద్దరు కానిస్టేబుళ్లను దగ్గర పెట్టుకుని మరీ లారీలను రోడ్డు మీద నిలిపివేయిస్తూ, తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. పోర్టు పనులు ముందుకు సాగకుండా నానా అరాచకం సృష్టిస్తున్నారు.

**సీఎంవోకు చేరినా..** ఇంటూరి అరాచకం గురించి పలువురు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే రంగంలోకి దిగిన సీఎంవో అధికారులు పోలీసు ఉన్నతాధికారులకు, జిల్లా పోలీసు అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. పోర్టు పనులకు ఎలాంటి ఆటంకాలు రాకూడదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. అయినా ఎమ్మెల్యే తన దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్న తీరు అధికార పార్టీ వర్గాల్లోనూ, నియోజకవర్గ ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై వివరణ కోరేందుకు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు 'ఆంధ్రజ్యోతి' ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

**ఆదిలోనే ఆటంకాలు!** రామాయపట్నం పోర్టుకు 2018 ప్రాంతంలో అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అక్కడికి సమీపంలోనే పేపరు మిల్లు నిర్మాణానికి అదే సమయంలో శ్రీకారం చుట్టారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం పేపరు మిల్లుకు తిలోదకాలు ఇచ్చి పోర్టు నిర్మాణ పనులను మాత్రమే చేపట్టింది. కొంతమేర పనులు జరిగాయి. ఆ తర్వాత ఎన్నికలు జరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో ఈనెల మొదటి వారంలో నిర్మాణ సంస్థ పోర్టు పనులు పునఃప్రారంభించింది. సముద్రంలో అసంపూర్తిగా ఉన్న బ్రేక్‌వాటర్ పనులు పూర్తిచేయడంపై దృష్టి సారించింది. ఇక్కడ పనులు ప్రారంభంకాగానే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రంగంలోకి దిగారు!

## పంచాయతీరాజ్ ప్రక్షాళన!

అధికారులు (ఎంపీడీవోలు), జిల్లా పంచాయతీ అధికారులు (డీపీవోలు), ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారులు (డిప్యూటీ సీఈవోలు), డివిజినల్ పంచాయతీ అధికారులు (డీఎల్‌పీవోలు), విస్తరణ అధికారుల (పీఆర్-ఆర్‌డీ ఈవోలు) ఉద్యోగ సంఘా లు, పంచాయతీరాజ్ అసోషియేషన్ జేఏసీ నేతలతో తాడేపల్లి కార్యాలయంలో కమిషనర్ కృష్ణతేజ, ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ సమావేశమయ్యారు. ప్రభుత్వం చేపట్టదలచిన సంస్కరణలను వారి ముందుంచారు. వీటిపై అన్ని కేడర్ల అధికారులు సంతృప్తి చెంది.. ఏకగ్రీవంగా ఆమోదించారు. ఉపముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ప్రక్షాళన దశలో మొదట ఉద్యోగుల కేడర్ విషయంలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా చేయాలని నిర్ణయించారు. ముందుగా ఈ శాఖలో పనిచేసే అధికారుల కేడర్ హోదాకు సంబంధించి ఉన్న అంతరాలను తొలగించే ప్రతిపాదనను రాష్ట్ర కేబినెట్ ఆమోదించడంతో మొదటి అడుగు విజయవంతమైంది.

**కేడర్ పోస్టులకు ఒకే హోదా..** సంస్కరణల్లో మొదటగా ఎంపీడీవో, డీఎల్‌పీవోలను ఒకే కేడర్‌గా నిర్ధారించారు. అసిస్టెంట్ డైరెక్టర్ కేడర్‌లో ఉన్న డీపీవోలకు డివిజినల్ అభివృద్ధి అధికారి (డిప్యూటీ డైరెక్టర్) హోదా కల్పించారు. ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీసీ) ప్రిన్సిపాళ్లకు డిప్యూటీ కమిషనర్ (అదనపు డైరెక్టర్) హోదా ఇచ్చారు. డీడీవో, డిప్యూటీ సీఈవో, డీపీవోలను ఒకే కేడర్ కిందకు చేర్చారు. వారు పదోన్నతి పొంది జడ్పీ సీఈవోలవుతారు. అయితే ఎంపీడీవోలను దేశవ్యాప్తంగా బ్లాక్ డెవల్‌పమెంట్ ఆఫీసర్లు(బీడీవో)లుగా పిలుస్తున్నందున మన రాష్ట్రంలో కూడా బీడీవోలుగానే పరిగణించాలని పంచాయతీరాజ్ అధికారుల సంఘాలు గతంలో ప్రభుత్వాన్ని కోరాయి. దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. 50 శాతం జడ్పీ సీఈవో పోస్టులను ఐఏఎస్ అధికారులతో భర్తీ చేయాలని నిర్ణయించారు. ఐఏఎసలు లేకపోతే ఆ ఖాళీలను పంచాయతీరాజ్ శాఖలోని ఫీడర్ కేటగిరీ నుంచి భర్తీ చేస్తారు. లేదంటే డిప్యుటేషన్‌పై నియమించుకునే వెసులుబాటు కూడా కల్పించారు.

**ఎంపీడీవోల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు చెక్..** తాజా సంస్కరణల్లో భాగంగా ఎంపీడీవోలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమించకుండా పదోన్నతులతో భర్తీ చేయాలన్న నిర్ణయం తీసుకున్నారు. పీఆర్-ఆర్‌డీ ఈవో కేడర్‌ను ఇక నుంచి డిప్యూటీ ఎంపీడీవోలుగా పరిగణిస్తారు. జడ్పీ సీఈవోలుగా ఇతర శాఖల అధికారులను డిప్యుటేషన్‌పై నియమించుకోవచ్చన్న నిర్ణయం కొందరు పంచాయతీరాజ్ అధికారులకు మింగుడు పడడంలేదు. 50 శాతం జడ్పీ సీఈవో పోస్టులను ఐఏఎస్ అధికారులకు కేటాయించడాన్ని వారు వ్యతిరేకించడం లేదు. కానీ ఫీడర్ కేడర్ లేకుంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై నియమించుకోవచ్చన్న నిర్ణయాన్ని రెవెన్యూ అధికారులు అవకాశంగా తీసుకుంటారని అనుమానిస్తున్నారు. శాఖలోకి ఇతర అధికారులు రాకుండా కట్టడి చేసే విధంగా సంస్కరణలు ఉండాలని, ఈ ఒక్క నిర్ణయాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు. పంచాయతీరాజ్ శాఖలో 300 మంది డీడీవోలు పనిచేస్తున్నారని.. అధికారుల కొరత లేదని.. కాబట్టి జడ్పీ సీఈవోలుగా ఇతర శాఖల అధికారులను డిప్యుటేషన్‌పై నియమించేందుకు ఇచ్చిన వెసులుబాటును తొలగిస్తూ సవరణచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఏకతాటిపైకి పంచాయతీరాజ్ పాలన..** రాష్ట్రంలో అన్ని శాఖల కంటే పంచాయతీరాజ్ శాఖ చాలా పెద్దది. లక్ష మందికి పైగా ఉద్యోగులున్న ఈ శాఖలో పాలన ఒక తాటి మీద లేకపోవడంతో గ్రామీణాభివృద్ధి సజావుగా సాగడం లేదు. ఎన్నో ఏళ్లుగా పాలకులు, బ్యూరోక్రాట్లు సంస్కరణలు తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తాజాగా ఉపముఖ్యమంత్రి జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థలన్నీ ఒకే చోట ఉండాలని నిర్ణయించారు. జడ్పీ సీఈవో, డీఎల్‌డీవో, డీపీవో, పీఆర్ ఇంజనీరింగ్ ఎస్ఈ కార్యాలయాలన్నింటినీ ఒకే కాంపౌండ్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీని వల్ల పంచాయతీరాజ్ పాలన సజావుగా సాగించేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. ఇది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీరాజ్ ఉద్యోగులకూ ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. ఒక వ్యవస్థతో మరో వ్యవస్థ పరస్పరం సహకరించుకునేలా ఇలా ఏకీకృతం చేస్తున్నారు.

## అభ్యర్థిత్వం అనూహ్యం

కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ (సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది.

**రేవంత్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే!**

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది.

**ఎట్టకేలకు అద్దంకికి అవకాశం..** తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు.

**అధిష్ఠానం ఆశీర్వాదంతో విజయశాంతి** తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఇటీవల ఆమె అధిష్ఠానం పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేసుకున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సోనియా సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన విజయశాంతి.. 2018 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీ రాజకీయాల్లో ఇమడలేక 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె చేరే సమయంలోనే పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే హామీ ఇచ్చారు. అధిష్ఠానాన్ని కలిసిన విజయశాంతి ఈ హామీని గుర్తు చేసినట్లు చెబుతున్నారు. ఈ హామీతోపాటు బీసీ మహిళ కోటాలో విజయశాంతిని అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది. అయితే విజయశాంతిని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె మూలాలకు సంబంధించిన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. 2005లో తల్లి తెలంగాణపార్టీని స్థాపించిన తొలిరోజుల్లో తన స్వస్థలం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్నగూడెంగా విజయశాంతి ప్రకటించుకున్న సంగతి తెలిసిందే.

**సామాన్య కార్యకర్త నుంచి ఎదిగిన శంకర్‌నాయక్**

కేతావత్ శంకర్‌నాయక్.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ప్రస్తుతం నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్.. జానారెడ్డికి సన్నిహితుడిగా పేరుంది. దీనికితోడు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ ఆయన అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచారు. పార్టీలో 30ఏళ్ల సీనియారిటీ ఉండడం కూడా శంకర్‌నాయక్‌కు కలిసొచ్చింది. శంకర్‌నాయక్ స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని కేతావత్ తండా. డిగ్రీ పూర్తయిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన శంకర్‌నాయక్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. సొంత మండలం దామరచర్ల నుంచి రెండు పర్యాయాలు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒక పర్యాయం ఎంపీపీగా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలూ జనరల్ స్థానం నుంచే శంకర్‌నాయక్ ఎన్నికవడం రాజకీయాల్లో అప్పట్లో విశేషంగా చెప్పుకొన్నారు.

**నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఇప్పటి దాకా 4 నామినేషన్లు దాఖలైనా.. వాటిలో ఒక్కటీ ప్రధాన పార్టీల నుంచి వచ్చినవి కావు. ఈ నామినేషన్లు.. స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడం లాంఛనమే. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు అభ్యర్థులను ప్రతిపాదించేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో ఆ రెండు పార్టీలూ తమ అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం లేదు. బీజేపీ.. తన అభ్యర్థిని రంగంలోకి దించాలంటే బీఆర్ఎస్ మద్దతు తీసుకోవడం ఒక్కటే మార్గం. అయితే బీఆర్ఎస్ మద్దతు తీసుకునే ప్రసక్తే ఉండదంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇక ఎంఐఎం తన అభ్యర్థిని రంగంలోకి దింపాలంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఒకరి మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి, ఒకటి సీపీఐకి ఇవ్వడంతో ఆ పార్టీ మద్దతు ఎంఐఎంకు లభించే అవకాశం లేదు

## ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన ఉప రాష్ట్రపతి... పరామర్శించిన ప్రధాని మోదీ

ఢిల్లీ ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్లో ధంకర్ కు చికిత్స

ఉప రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని పరి వాళ ఢిల్లీ ఎయిమ్స్ లో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ నేడు ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించారు. చికిత్స పొందుతున్న జగదీప్ ధంకర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని, ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. కాగా, 73 ఏళ్ల జగదీప్ ధంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం ఆయనకు క్రిటికల్ కేర్ యూనిట్ లో చికిత్స అందిస్తోంది.




## ఎన్టీఆర్ వైద్య ట్రస్ట్.. అస్తవ్యస్తం!

**సేవ కంటే రాజకీయాలకే అడ్డా.. గాడి తప్పిన పాలన.. లక్ష్యం పక్కదారి**

**కీలక పోస్టుల్లో అర్హత లేని అధికారులు.. ఇతర శాఖల వారికి బాధ్యతలు**

**అందినకాడికి దోచేయడమే పని.. ఆస్పత్రులపై కక్షసాధింపు చర్యలు**

**మంత్రి, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు**

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాజకీయాలకు అడ్డాగా మారింది. వైద్యంపై అవగాహన లేని అధికారులను నియమించడం, అర్హత లేని అధికారులను కీలకమైన స్థానాల్లో కూర్చోబెట్టడంతో ట్రస్ట్ ప్రధాన లక్ష్యం దారి తప్పుతోంది. ముఖ్యంగా ట్రస్ట్‌లో విభాగాధిపతులు అందినకాడికి దోచేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇతర శాఖలకు చెందిన కొంతమంది అధికారులు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో వాలిపోయారు. వీరి రాకతో ట్రస్ట్ పరిపాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. అధికారులే ఒకరిపై మరొకరు అంతర్గతంగా ఫిర్యాదులు చేసుకోవడం... ట్రస్ట్‌లో వర్గాల వారీగా చీలిపోవడం... ఈవోలు, జేఈవోల పోస్టుల విషయంలో ఒక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం... వీరికి నచ్చని అధికారులపై బయట వ్యక్తులతో వీళ్లే ఫిర్యాదులు చేయించడం... వాటిని తీసుకువెళ్లి ట్రస్ట్ సీఈవో ముందు పెట్టడం... ఇలా ట్రస్ట్‌ను రాజకీయాలకు కేంద్ర బిందువుగా మార్చేశారు. బయట నుంచి వచ్చిన అధికారుల వ్యవహార శైలి ట్రస్ట్ సీఈవోకు పెద్ద తలనొప్పిగా మారింది. ట్రస్ట్ అధికారులంతా కలిసి వ్యవస్థ మొత్తాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు.

**సర్కారు లక్ష్యానికి భిన్నంగా...** ప్రభుత్వం ఇన్సూరెన్స్, ట్రస్ట్ ద్వారా పేద ప్రజల కు రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలనే లక్ష్యం తో పని చేస్తోంది. దానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంటే.. ట్రస్ట్ అధికారులు మాత్రం అంతర్గత వివాదాలతో ట్రస్ట్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారు. కొత్తగా వచ్చిన ట్రస్ట్ సీఈవో కూడా పూర్తిస్థాయిలో దృష్టిసారించడం లేదు. కొత్తగా ట్రస్ట్‌లోకి వచ్చిన అవగాహన లేని అధికారులపై ఆధారపడుతున్నారు. దీంతో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో పాలన గాడి తప్పుతోంది. ట్రస్ట్‌లో ఎంప్యానల్‌మెంట్ అనేది కీలకం. ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలకు దీని ద్వారానే అనుమతులు ఇస్తారు. ఈ విభాగంలో కూడా అవినీతి ఎక్కువగా ఉంటోంది. మొన్నటి వరకూ ఎంప్యానల్‌మెంట్‌లో కీలకంగా వ్యవహరించి న అధికారిపై ఆరోపణలు వచ్చాయి. సదరు అధికారిపై ఆరోపణల నేపథ్యంలో ఇప్పుడైనా సమర్థుడైన అధికారికి ఎంప్యానల్‌మెంట్ బాధ్యతలు అప్పగించారా.. అంటే అదీ లేదు. ఒకే అధికారికి 3 విభాగాలు.. డీఎంఈ కార్యాలయంలో క్యాన్సర్ కేర్ యూనిట్లు పర్యవేక్షించే అధికారిని తీసుకువచ్చి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో కీలకమైన బాధ్యతలు అప్పగించారు. ఎంప్యానల్‌మెంట్ ఈవో(ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) బాధ్యతలతో పాటు ఈవో ఆపరేషన్స్, ఈవో ఈహెచ్‌ఎస్, చీఫ్ మెడికల్ ఆడిట్ విభాగాలు మొత్తం ఆయన చేతుల్లో పెట్టారు. ఎంప్యానల్‌మెంట్ విభాగంలోనే పని భారం ఎక్కువగా ఉంటుంది. ఈవో ఆపరేషన్స్ అంటే.. ప్రీ-ఆర్థలకు అనుమతులు ఇవ్వాల్సిన బాధ్యత ఈ విభాగానిదే. ఈహెచ్‌ఎస్ కూడా ట్రస్ట్‌లో కీలకం. ఈ మూడు విభాగాలను ఒకే అధికారి చేతుల్లో పెట్టారు. డీఎంఈ కార్యాలయంలో క్యాన్సర్ కేర్ యూనిట్ల పర్యవేక్షణలో సదరు అధికారులు అంత యాక్టివ్‌గా ఉండే వారు కాదు. అలాం టి వ్యక్తికి ట్రస్ట్‌లోని కీలకమైన విభాగాలు మొత్తం అప్పగించేశారు. ట్రస్ట్ అధికారులు ఏ ఉద్దేశంతో బాధ్యతలు మొత్తం ఆయనకు అప్పగించారో? తాము చేసే అవినీతిని ప్రశ్నించకూడదు.. చెప్పినట్లు చేసేవారు కావాలన్న ఉద్దేశంతో సదరు అధికారిని ట్రస్ట్‌కు తెచ్చారన్న విమర్శలున్నాయి.

**పర్యవేక్షణ ఏదీ?** ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌పై ఆరోగ్య శాఖ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ట్రస్ట్ నిర్వహణపై అధికారులు కనీసం దృష్టి పెట్టడం లేదు. దీంతో ట్రస్ట్‌లో కొంతమంది అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. ట్రస్ట్‌పై కనీస అవగాహన లేని ఇతర శాఖల నుంచి వచ్చిన అధికారులకు కీలకమైన విభాగాల బాధ్యతలు అప్పగించారు. ట్రస్ట్‌లో సదరు అధికారుల రచ్చ అంతా ఇంతా కాదు. ఒక అధికారి ఆస్పత్రులను ఎలా ఇబ్బందులు పెడతామని ఆలోచిస్తే.. మరో అధికారి ఆస్పత్రుల నుంచి వసూళ్లు చేసుకోవడం ఎలా అన్న దానిపైనే దృష్టి పెడుతున్నారన్న విషయం బహిరంగ రహస్యంగా మారింది. పేదవాడికి ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే... సదరు అధికారులు మాత్రం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వ్యవహరిస్తున్నారు.

## అభినవ అన్నమయ్య గరిమెళ్ల అస్తమయం

అభినవ అన్నమయ్యగా కీర్తినందుకున్న టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్(76) ఇక లేరు. తిరుపతి భవానీనగర్‌లో నివాసం ఉంటున్న ఆయన ఆదివారం సాయంత్రం గుండెపోటుతో కన్నుమూశారు. ప్రముఖ సంగీత విద్వాంసుడిగా ప్రఖ్యాతి గాంచిన గరిమెళ్ల 600కు పైగా అన్నమయ్య కీర్తనలను స్వరపరచి వెలుగులోకి తెచ్చారు. 6వేలకు పైగా కచేరీలు చేశారు. ప్రత్యేకించి 'వినరో భాగ్యము విష్ణుకథ', 'పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు', 'జగడపు చనువుల జాజర', 'తిరువీధుల మెరసీ దేవదేవుడు', 'సందెకాడ పుట్టినట్టి ఛాయల పంట', 'ఇతడొకడే సర్వేశ్వరుడు', 'నమో నారాయణాయ నమో' వంటి కీర్తనలు ఆయనకు ఎంతో గుర్తింపు తెచ్చాయి. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటు లలిత సంగీతం, జానపద సంగీతంలోనూ ఆయన సుప్రసిద్ధులు. సిలికానాంధ్ర సంస్థ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన లక్ష గళార్చనలో బాలకృష్ణ ప్రసాద్ ప్రధాన గాయకులు. ఆ కార్యక్రమం గిన్నిస్ బుక్‌లో నమోదైంది.

**శ్రీవారి సేవకే అంకితం** 1948లో రాజమండ్రిలో కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు గరిమెళ్ల జన్మించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్.జానకి ఈయనకు స్వయాన పిన్ని. మృదంగ విద్వాంసులైన తండ్రి నుంచి సంగీతం పట్ల మక్కువ పెంచుకున్నారు. 1978లో టీటీడీ అన్నమయ్య ప్రాజెక్టులో గాయకుడిగా చేరిన ఆయన 2006లో ఉద్యోగ విరమణ పొందారు. 2012 నుంచి 2023 వరకూ టీటీడీ ఆస్థాన విద్వాంసుడిగా కొనసాగారు. అన్నమయ్య కీర్తనలను ప్రపంచవ్యాప్తం చేశారు. నేదునూరి కృష్ణమూర్తి, పశుపతి వంటి గురువుల వద్ద శిక్షణ పొందిన ఆయన 300 కీర్తనలను నాన్‌స్టాపగా పాడారు. ఎందరో శాస్త్రీయ కచేరీలు చేసినా తెలుగునాట సంకీర్తనా యజ్ఞ ప్రక్రియను తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత గరిమెళ్లకే దక్కుతుంది. హరి సంకీర్తన ద్వారా ఎందరో శిష్యులను తీర్చిదిద్దారు. సినిమా అవకాశాలు వచ్చినా శాస్త్రీయ సంగీతానికి, స్వామివారి సేవకు జీవితాన్ని అంకితం చేశారు. 2020లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్నారు. అపర అన్నమయ్య, అన్నమాచార్య సంకీర్తనా మహతి బిరుదులు స్వీకరించారు. గరిమెళ్ల మంచి భక్తి గీత రచయిత కూడా. శ్రీవేంకటేశ్వర స్వామి సేవకులుగా ఉన్నప్పటికీ ఆయన స్వతహాగా హనుమాన్ భక్తులు. 21 ఆంజనేయ కృతులు రచించి స్వరపరిచారు. వినాయకుడిపై 50 కృతులు రచించారు. దాదాపు 150 శివ పద కీర్తనలను స్వరపరచి ఆలపించారు. వెయ్యికి పైగా కీర్తనలు రచించి స్వరపరచి జన బాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారు. ఆయన స్వరపరచిన సంకీర్తనలను టీటీడీ అనేక పుస్తకాలుగా ప్రచురించింది. టీటీడీతో పాటు కంచి కామకోటి పీఠం, అహోబిల మఠం ఆస్థాన సంగీత విద్వాంసులుగా సేవలు అందించారు.

# నేషనల్ హైవే లో కోల్పోతున్న రైతులఅనుభవంలోనిప్రభుత్వభూములకు పరిహారం ఇవ్వాలి : సిపిఎం



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని పాత మాడుగుల ఎర్ర మఠం సింగరాజుపల్లి గోకవరం దుద్యాల తదితర గ్రామాల్లో కల్వకుర్తి - నంద్యాలనేషనల్ హైవే 167క లో భూములు కోల్పోతున్న రైతుల అనుభవంలోని ప్రభుత్వ భూములకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు పెద్ద గుమ్మడాపురం గ్రామ సర్పంచ్ నక్క విజయ్ కుమార్ డిమాండ్ చేశారు ఆదివారం నాడు పాతమాడుగుల ఎర్రమఠం. సింగరాజు పల్లి గ్రామాల్లో పర్యటించి నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులసమస్యలనుతెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్డిఓ రెవిన్యూ అధికారులు అనుభవంలో ఉండి భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు ఆన్లైన్ అడంగల్ తో నిమిత్తం లేకుండా నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ భూములకు నష్టపరిహారం ఇవ్వలేమనడం సరికాదన్నారు ప్రభుత్వ భూములు అనుభవిస్తున్న రైతుల పేర్లనుఆన్లైన్లో చేర్చాల్సిన బాధ్యత తాసిల్దార్ రెవెన్యూ అధికారులది కానీ రెవెన్యూ అధికారులు అనుభవంలో ఉన్న రైతుల పేర్లను ఆన్లైన్ లో చేర్చకుండాఒకరి భూమిని మరొకరిపేరుతో ఆన్లైన్ చేయడం వల్ల అధికారులు చేసిన తప్పులకు రైతులు బలి పశువులవుతున్నారని ఆరోపించారు కొత్తపల్లి మండలంలో రెవిన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి తప్పులు జరిగాయని ప్రభుత్వ భూములు అనుభవిస్తున్న రైతుల పేర్లు నేటికీ ఆన్లైన్లో లేవు రైతుల భూములు ఆన్లైన్లో ఎక్కించుకోవడానికి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతున్న రెవెన్యూ అధికారులు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వ భూములను అనుభవిస్తున్న రైతుల పేర్లు ఆన్లైన్లో లేని కారణంగా నష్టపరిహారం ఇవ్వలేమనడం సరికాదని ఇప్పటికైనా ఆన్లైన్లో ఉన్న తప్పులను సరిచేసి రైతుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములకు నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే బాధిత రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఈ పులి కంటి పెద్ద నారాయణ గంగేశ్వరుడు చిన్న వెంకటస్వామి పెద్ద వెంకటస్వామి వేదమూర్తి శివలింగం తదితరులు పాల్గొన్నారు

# జీవిత సారాంశాన్ని తెలిపే చిన్న కథ

ఒకప్పుడు ఒక సాధువు తన ఆశ్రమంలో కూర్చుని ఉన్నాడు. అప్పుడు ఆయన శిష్యులలో ఒకడు, స్వతహాగా కొంచెం కోపిష్టి, ఆయన దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు గురూజీ, మీరు ఎవరిపైనా కోపం తెచ్చుకోకుండా, మంచిగా ఎలా ఉంటున్నారు? మీ మంచి ప్రవర్తన యొక్క రహస్యం ఏమిటో దయచేసి మాకు చెప్పండి? సాధువు అన్నాడు– నా రహస్యం నాకు తెలియదు, కానీ నీ రహస్యం నాకు ఖచ్చితంగా తెలుసు! అన్నాడు "నా రహస్యం! ఏమిటి స్వామి?" ఆశ్చర్యంగా అడిగాడు శిష్యుడు. "వచ్చే వారంలోపు నువ్వు చనిపోతావని నాకు తెలుసు కానీ నీకు తెలిస్తే బాధపడతావు!" అన్నాడు సాధువు విచారంగా.వేరే ఎవరైనా ఇలా చెప్పి ఉంటే, శిష్యుడు దానిని హాస్యాస్పదంగా తోసిపుచ్చగలిగేవాడు, కానీ సాధువు నోటి నుండి వచ్చిన దానిని ఎవరైనా ఎలా ఖండించగలరు? శిష్యుడు విచారంగా గురువు ఆశీస్సులు తీసుకున్న తర్వాత అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి శిష్యుడి స్వభావం పూర్తిగా మారిపోయింది. ఆయన అందరినీ ప్రేమగా చూసేవాడు, ఎవరిపైనా ఎప్పుడూ కోపం తెచ్చుకోలేదు. ఆయన ఎక్కువ సమయం ధ్యానం మరియు పూజలలో గడిపేవారు. అతను ఎవరితో చెడుగా ప్రవర్తించాడో వారి దగ్గరికి వెళ్లి క్షమించమని వేడుకునేవాడు. త్వరలోనే సాధువు ప్రవచనం ఒక వారంలో నెరవేరబోతోంది. శిష్యుడు గురువును చివరిసారిగా చూసి ఆయన ఆశీస్సులు పొందుదాం అనుకున్నాడు. అతను అతని ముందు చేరుకుని ఇలా అన్నాడు–లి "గురూజీ, నా సమయం ముగియబోతోంది, దయచేసి నన్ను ఆశీర్వదించండి!" "నా ఆశీస్సులు ఎప్పుడూ నీతోనే ఉంటాయి నాయనా. సరే, గత ఏడు రోజులు ఎలా గడిచాయో చెప్పు? నువ్వు ఇంతకు ముందులాగా ప్రజలపై కోపం తెచ్చుకున్నావా?



సాధువు ఆ ప్రశ్న అడిగాడు.

"లేదు–లేదు, అస్సలు కాదు. నాకు బతకడానికి ఏడు రోజులే మిగిలి ఉన్నాయి, దాన్ని పనికిరాని వాటి కోసం ఎలా వృధా చేయగలను? "నేను అందరినీ ప్రేమగా చూసాను మరియు నేను బాధపెట్టిన వారిని క్షమించమని కూడా అడిగాను" అని శిష్యుడు వెంటనే చెప్పాడు. సాధువు నవ్వి, "నా మంచి ప్రవర్తన రహస్యం ఇదే" అన్నాడు. "నేను ఎప్పుడైనా చనిపోవచ్చని నాకు తెలుసు కాబట్టి, నేను అందరినీ ప్రేమగా చూస్తాను మరియు ఇదే నా మంచి ప్రవర్తన యొక్క రహస్యం. జీవిత పాఠాన్ని నేర్పడానికి మాత్రమే సాధువు తనకు మరణ భయాన్ని చూపించాడని శిష్యుడు అర్థం చేసుకున్నాడు. వాస్తవానికి మనకు ఇంకా ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి :– ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం మరియు శనివారం, ఎనిమిదవ రోజు సృష్టించబడలేదు. కాబట్టి మనం కూడా ఈరోజు నుండి మరియు ఇప్పుడే మన ప్రవర్తనను మార్చుకోవడం ప్రారంభిద్దాం

పి.వి.సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# పరులకు సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుంది

## ఇబ్బందుల్లో ఉన్నవారిని సేవా దృక్పథంతో ఆదుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**ఆకివీడు చీఫ్ బ్యూరో మార్చి 9 పల్లె వెలుగు**

సమాజంలో ప్రతి ఒక్కరు పరస్పరం గౌరవించుకుంటూ, సేవా దృక్పథంతో పనిచేసినప్పుడే సమాజం శాంతియుతంగా ఉంటుంది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు వందే ముకుంద ఆర్.సి మీట్ నేతృత్వంలో ఆకివీడు లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన సేవా మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద వర్గాల వారికి ఉపాధి నిమిత్తం రూ.6 లక్షలు విలువ చేసే 30 కుట్టు మిషన్లు, చిరు వ్యాపారస్తులకు 50 గొడుగులు, 10 ట్రై సైకిల్లు, 2 వైండింగ్ మిషన్లు, గ్రైండర్లు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు. నా చిన్నతనం నుండి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను చాలా దగ్గర ఉండి చూడటం జరిగిందన్నారు. మా నాన్నగారు లయన్స్ క్లబ్ సభ్యులని, లైన్స్ క్లబ్ అన్నా, గౌరవ సభ్యులు అయినా అంటే తనకెంతో గౌరవం అని అన్నారు. ఈ రోజు సేవ మహోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకుని పేద వర్గాల వారికి ఉపాధి నిమిత్తం ఉపకరణాలు అందించటం సంతోషంగా ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎదుటివారికి



సహాయం చేయడంలో కలిగే ఆనందం గొప్పద్దన్నారు. జీవితంలో మన గురించి మనం కాకుండా ఎదుటి వారు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని సేవా దృక్పథంతో ఆదుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండి సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించి సమాజ సేవలో పాల్గొనాలని అన్నారు. అప్పుడే మనకు అవగాహనతో పాటు మంచి జరుగుతుందని చెప్పారు. రంజాన్ మాసం జరుగుచున్న సందర్భంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మనం బాధలో ఉన్నప్పుడు ఒక పేదవానికి ఆకలిని తీరిస్తే మన మనసు సంతోషం పడుతుందని ఇస్లాంలో వినడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమమునకు అనేకమంది వారి సమస్యలు పరిష్కారానికి వస్తూ ఉంటారు, ఈ సందర్భంలో ఒక దివ్యంగా విద్యార్థి కాలేజీకి వెళ్లి చదువుకోవటానికి ఇబ్బందిగా ఉంది, కాలేజీకి వెళ్లడానికి బైకు కావాలని కోరగా ప్రభుత్వ పరిధిలో సాధ్యం కాదని లయన్స్ క్లబ్ కృష్ణరాజు తెలపగా వెంటనే స్పందించి బైకు ఏర్పాటు చేసి దివ్యాంగ విద్యార్థికి ఇవ్వడం జరిగిందని అన్నారు. బైకు అందుకున్న ఆ విద్యార్థి ముఖంలో చెప్పలేని ఆనందమును చూడటం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా జిల్లాలోని లయన్స్ క్లబ్ మహిళ అధ్యక్షులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఎం జె ఎఫ్ లయన్ రీజియన్ చైర్ పర్సన్ జి.కృష్ణమూర్తి, కనకదుర్గ దంపతులు, స్క్వాడ్రన్ లీడర్ జయసింహా, జిల్లా డిస్టిక్ గవర్నర్ కాకరాల వేణుబాబు, డిస్టిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ వి ఎస్ పాపారావు నాయుడు, సెకండ్ వైస్ గవర్నర్ బి సుబ్బారావు, సభ్యులు ఈ సత్యనారాయణ, డా. ఎం వి ఎస్ రాజు, సిహెచ్ కృష్ణంరాజు, వబిలి శెట్టి కనకరాజు, ఆర్ వి ఎస్ సూర్యనారాయణ రాజు, జి.ఈశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 10 సోమవారం నుండి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమ ప్రారంభం

## జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 9, పల్లె వెలుగు** మార్చి 10 నుండి ప్రతి సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా గత నెల రోజులుగా తాత్కాలికంగా నిలుపుదల చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని తిరిగి మార్చి 9వ తేదీ నుండి యధావిధిగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు, డివిజన్, మండల ప్రధాన కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్, మండల కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజలు ఆయా కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**కర్నూలు, పల్లె వెలుగు**....కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్



నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# కడప జిల్లా ప్రముఖ జ్యోతి క్షేత్రంలో కాశినాయన ఆశ్రమ వసతి గృహాలను పడగొడుతున్న ఫారెస్ట్ అధికారులు.

## పడగొట్టండి సార్ పడగొట్టండి.

చివరిరోజుల్లో కన్న బిడ్డలు కూడు పెట్టకపోతే ఆసరా ఇవ్వడానికి కాశినాయన ఉన్నాడనే ముసలోళ్ల నమ్మకాన్ని పడగొట్టండి. ఆకలంటూ వెళ్లిన వాడికి లేదనకుండా కుడుపునింపుతున్న దాతృత్వాన్ని పడగొట్టండి. ఎంత మంది వచ్చారు ఎన్నాళ్లుంటారు మీ కులమేంటి గోత్రమేంటి మతమేంటి ప్రాంతమేంటి అనే పట్టింపు లేకుండా జరిగే నిత్యాన్నదానాన్ని పడగొట్టండి. అదేంటి ఆశ్రమం పేరిట అడవిని ఆక్రమిస్తే ఎలా..? అదసలే టైగర్ జోన్ అంటారేమో..!

**ఎక్కడ లేదు అడవి..! ఎక్కడ లేదు రిజర్వ్ ఫారెస్ట్..!** శ్రీశైలం ఇండేది నల్లమల నడి మధ్యన కాదా? ఇంకా చెప్పాలంటే ఎన్ఎస్టీఆర్ టైగర్ జోన్ హార్ట్ మధ్యలో కొన్ని వేల ఎకరాల్లో ఉంది.

**అది కాదా ఉల్లంఘన?** కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఏమైనా రెవెన్యూ భూముల్లో కొలువై ఉన్నాడా..? తిరుమల ఒక బయో స్పియర్ రిజర్వ్. ఎంత అడవి ఆక్రమణ జరిగి ఉండొచ్చు. **అది కాదా ఉల్లంఘన?** ఏటా కొన్ని లక్షలాది మంది నలభై ఒక్క రోజుల మండల దీక్ష చేసే అయ్యప్ప స్వామి గుడి ఉండే శబరిమల పెరియార్ టైగర్ రిజర్వ్ లో లేదా? **అది కాదా అతిక్రమణ?** ఆది యోగి పేరుతో కోయంబత్తూరు దగ్గర.

## గొప్పగా పోలీస్ శునకం(డాలి )పదవీ విరమణ కార్యక్రమం

**అనంతపురం(అర్బన్) మార్చి 9 పల్లె వెలుగు** అనంతపురం జిల్లా పోలీస్ జాగిలం( డాలి ) అందించిన సేవలు మరువలేనివి అని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కొనియాడారు . జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం డాలి పదవి విరమణ కార్యక్రమన్ని నిర్వహించారు. అందులో భాగంగా 'డాలి'ని పూలమాలు వే సి ఘనంగా సన్మానం చేశారు. 11 సంవత్సరాలు గా జిల్లా పోలీస్ శాఖకు ఎన లేని సేవలు అందించిందని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా మొత్తంలో జరిగిన అనేక హత్యల,దొంగతనాల నేరస్తులను పట్టించింది అని ఆయన పేర్కొన్నారు.' డాలీ' పదవీ విరమణ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**యాడికి ( అనంతపురం జిల్లా) మార్చ్ 9 పల్లె వెలుగు** యాడికి లోని పిన్నే పల్లి దార్లో జరుగుతున్న పైప్ లైన్ పనులను %మీూా జీ.జ% అ స్మిత్ రెడ్డి గారు పరిశీలించారు. పంచాయతీ నిధులు ?25 లక్షలతో పైప్ లైన్లు పనులు చేపట్టారు. పనులు వేగవంతం చేయాలని %=. ఔ. ూ%.ఇంజనీర్ ను ఆదేశించారు. రెండు నెలల కిందట గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి పైప్ లైన్ ఏర్పాటు చేసినందుకు మహిళలు ఎమ్మెల్యే గారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహిళా నిరుద్యోగులకు శుభ వార్త

**ఆకుతోటపల్లి అనంతపురం జిల్లా మార్చి 9 పల్లె వెలుగు** అనంతపురం సత్య సాయి జిల్లా మహిళా నిరుద్యోగులకు (రూడ్ సెట్) గుడ్ న్యూస్ చెప్పింది. ఏప్రిల్ 4 నుంచి మే 3 వ తేదీ వరకు ఉచితంగా యూనివర్సిటీ పక్కన ఆకుతోటపల్లిలో శిక్షణ కార్యాలయంలో జర్దొస్తీ మగ్గం, కుట్టుమిషన్ లలో శిక్షణ ఇవ్వబోతున్నట్లు డైరెక్టర్ 'విజయలక్ష్మి' పత్రిక ముఖంగా తెలియజేశారు. ఉచిత భోజనం వసతులు కల్పించబడతాయని, మరిన్ని విషయాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



## ఆర్జీఎం ఎక్స్పో 2025 కు మంత్రి ఫరూక్ ఆహ్వానం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు :**నంద్యాల ... ఆర్జియం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో మార్చ్ 15 , 16 వ తేదీలలో జరుగు ఆర్జీఎం ఎక్స్పో 2025 కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరుక్ ని ఆహ్వానించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు , సుధీర్ , సుబ్రి తదితరులు పాల్గొన్నారు



## గుర్తు తెలియని వ్యక్తి చెట్టు కు ఉరి వేసుకొని ఆత్మహత్య!

**హిందూపురం మార్చ్ 9 పల్లె వెలుగు** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఫెరికల్చర్ కార్యాలయం ప్రాంగణంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పెట్టు చేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం వివరాల మేరకు శనివారం రాత్రి మృతుడు ఉరి వేసుకుని ఉండవచ్చునని ఆయన ఆదివారం తెలియజేశారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతుడిని గుర్తించిన వారు 9440796845 తెలపాలని కోరారు.



# ఏలూరు రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపిపుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**కొల్లేరు ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**

**- కోటి రూపాయల ప్రభుత్వ నిధులతో గుడివాకలంక గ్రామ ప్రజల కరెంట్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**- కొల్లేరు ప్రజల సంక్షేమం కోసం అండగా నిలిచిన నెక్స్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రమణ్యం**

**- ఏలూరు గ్రామీణ ప్రజల కోసం రూ.50లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంట్లు, ఫంక్షన్ హాల్స్ నిర్మాణం**

**- నెక్స్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రమణ్యం సేవలు అభినందించి సత్కరించిన ఎంపి, ఎమ్మెల్యే**

ఏలూరు రూరల్, చీఫ్ బ్యూరో మార్చ్ 9 పల్లె వెలుగు కొల్లేరు ప్రజలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు నియోజక వర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలంలో ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. గుడివాక లంక గ్రామంలో ఇప్పటి వరకు ఉన్న 5మెగా వాట్ల ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రజల అవసరం మేరకు విద్యుత్ నీ అందించలేక పోవటం వల్ల, విద్యుత్ సరఫరాలో నిత్యం ఎదురవుతున్న సమస్యలతో సుదీర్ఘ కాలంగా అక్కడి ప్రజలు కరెంట్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. అయితే దెందులూరు ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ లంక గ్రామాల ప్రజల సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి వివరించగా సత్వరమే చర్యలు చేపడతామని వారికి భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ విద్యుత్ శాఖ ఉన్నత అధికారులతో తగిన చర్యలు తీసుకునే లాగా వారికి తగిన సూచనలు జారీ చేసి గుడివాకలంక గ్రామంలో 8 మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ ను దాదాపు కోటి రూపాయల ప్రభుత్వ నిధులను వెచ్చించి ఈరోజు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎనిమిది మెగావాట్ల ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించి లంక గ్రామాల ప్రజల కరెంట్ కష్టాలను తీర్చారు...

**దాతృత్వం చాటిన నెక్స్జెన్ సుబ్రమణ్యం** స్థానిక కాట్లంపూడి, తిమ్మారావు గూడెం గ్రామాల ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి నెక్స్ట జెన్ కంపెనీ అధినేత అయిన అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం గారి సహకారంతో దాదాపు రూ.30 లక్షల రూపాయలను వెచ్చించి నిర్మించిన రెండు వాటర్ ప్లాంట్లను ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్లు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా బాబు ఖాన్ గూడెంలో 9 లక్షల రూపాయలతో స్థానిక ఆలయం వద్ద నిర్మించిన ప్రహరీ గోడ శిలాఫలకాన్ని ఆవిష్కరించగా, మరో 14 లక్షల రూపాయలు వెచ్చించి జాలిపూడి గ్రామంలో రజకుల కాలనీలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని కూడా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నెక్స్ట జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రారంభించారు. దాదాపు రూ.50 లక్షల రూపాయలు పైగా వెచ్చించి ఏలూరు రూరల్ మండల ప్రజలకు సేవలు అందించిన నెక్స్ట జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంని ఈ



సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సహా పలువురు కూటమి నాయకులు , గ్రామ ప్రజలు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూలి "ఏలూరు రూరల్ మండల ప్రజల త్రాగునీరు కష్టాలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అతి త్వరలోనే ఏలూరు రూరల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సురక్షితమైన గోదావరి జలాలను పంపిణీ చేసే విధంగా బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గుడివాక లంక గ్రామ ప్రజల కరెంటు కష్టాలను తీర్చడం కోసం కోటి రూపాయల నిధులను వెచ్చించి ఎనిమిది మెగావాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తాజా పరిస్థితుల వల్ల కొల్లేరులో నెలకొన్నటువంటి సమస్యల వల్ల ఏ ఒక్క కొల్లేరు ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొల్లేరు సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అన్ని విధాల కొల్లేరులోని ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు ఆందోళన అధైర్య పడాల్సిన అవసరం లేదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొల్లేరు ప్రజలకు భరోసా ఇచ్చారు." ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు నేతల రవి, సైదు సత్యనారాయణ నెక్స్ట జెన్ సిబ్బంది సహా పలువురు కోటమి నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన..

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి






నెల్లూరు మార్చి 09పల్లె వెలుగు పేదల సంక్షేమం కోసం అనునిత్యం కష్టపడుతూ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నాడు నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని 27 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఎటువంటి కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమాన్ని అందిస్తుందన్నారు.గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులను చెల్లిస్తూనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రయాణిస్తుందన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘ నిధులను పంచాయతీలకు అందించకుండా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన దశ నుండి 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకు పంపినటువంటి గొప్ప ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద బడికెళ్లే ప్రతి బిడ్డకు 15వేల చొప్పున కుటుంబంలోని అందరు బిడ్డలకు అందిస్తామన్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. అలాగే రైతాంగానికి అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేల రూపాయలను మూడు విడతలుగా అందిస్తామన్నారు. అప్పులకుప్పగా మారిన రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిన పెడుతూ, ఒక్కొక్క హామీని క్రమంగా నెరవేరుస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రుల సహాయ సహకారాలతో పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే త్వరలోనే రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదలై రాజధాని పరిసర ప్రాంతాలు కళకళలాడే రోజులు వస్తున్నాయన్నారు. అదేవిధంగా శాసనసభకు గౌరవమివ్వని, ప్రజాతీర్పుకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు పాతర వేసిన ప్రతిపక్షంను ప్రజలు శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు. శాసనసభకు హాజరుకాకుండా పత్రికా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూ, శాసనసభ ద్వారా సమాధానం చెప్పమని కోరడం విడ్డూరమన్నారు. ఇది ప్రజల తీర్పును అవహేళన చేయడమేనన్నారు. ఈ విధమైన వింత పోకడలను, అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలని ప్రతిపక్షానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ వివిధ స్థాయిల నాయకులు అనేకమంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి అండగా కూటమి ప్రభుత్వం

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన టీడీపీ కన్వీనర్ అరికట్ల జనార్ధన్ నాయుడు

మర్రిపాడు మార్చి 09 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రమనారాయణరెడ్డి అధ్యక్షతన నెల్లూరు ఆనం క్యాంప్ ఆఫీసు నందు మర్రిపాడు మండలం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల.జనార్ధన్ నాయుడు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందిఅని .ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని..మర్రిపాడు మండలపరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ కు అర్హులైన 8 మందికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల అందజేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి, మండల స్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం చేపట్టినట్లు, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు' రాజేష్' పిలుపునిచ్చారు. అనంతపురం మున్సిపల్ కార్యాలయంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. పలుమార్లు అధికారు లకు, ప్రభుత్వానికి విన్నవించిన సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.




## 53 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కుల పంపిణీ



రాప్తాడు( అనంతపురం జిల్లా) మార్చి 9 పల్లె వెలుగు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత 53 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ?52.65 లక్షల విలువైన చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన 7 గురికి రూ 4.35 లక్షలు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు, అంతపురం రూరల్, రాప్తాడు మండలం సంబంధించిన 30 మందికి రూ 33.32 లక్షల విలువైన పంపిణీ చేశారు.





## నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన రాష్ట మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు నంద్యాల పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న నెరవాటి హాస్పిటల్స్ తమ నూతన బ్రాంచ్ను పద్మావతి నగర్లో స్థాపించడం జరిగింది. ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నెరావటి హాస్పిటల్స్ అధినేత నిరవాటి డాక్టర్ వినోద్ కుమార్ , డాక్టర్ అరుణ కుమారిలు అనేక ఏళ్లుగా నంద్యాల ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న విశ్వసనీయ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతన బ్రాంచ్ ప్రారంభమవడం నంద్యాల ఆరోగ్య రంగంలో మరొక ముందడుగు అని తెలిపారు. ఇది ప్రజలకు మరింత చేరువగా, అధునాతన వైద్య పరికరాలను ఉపయోగించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని అయన అభిప్రాయపడ్డారు. నంద్యాలలో నూతనంగా ప్రారంభమైన ఈ హాస్పిటల్ నంద్యాల పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాని తెలిపి హాస్పిటల్ యాజమాన్యనికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి ఫరూక్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ , డాక్టర్ ఫాతిమాభి , డాక్టర్ సుమన్ కుమార్ , ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.





## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు ...



కర్నూలు పల్లె వెలుగు ..కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్ ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చారు. వివిధ కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు.ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 2,818 మందిని జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలలో, పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

# వ్యక్తిగత ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ

కర్నూలుపల్లె వెలుగు .... వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతికళ అన్నారు. అనంతరం ఆమె %జఎజ% వెల్దుర్తి ని మరియు %భాఎజ% రామర్ల కోట పరిధిలోని రత్నపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వ్యక్తిగత ,పరిసరాల పరిశుభ్రత మరియు పరిశుభ్రమైన త్రాగు నీటి ఆవస్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను వేడిగా వండుకొని తినాలని మరియు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ఒకటవ వార్డు పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గ్రామస్తులు ,పంచాయతీ వారితో కలిసి వైద్య సిబ్బంది పారిశుధ్య పనులను చేపట్టాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది మరియు వైద్యులు గ్రామ పరిధిలో మురికి కాలువల వద్ద పైపులైన్ల లీకేజీని తనిఖీలు నిర్వహించాలని తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ నాగప్రసాద్ , సంచార క్లినిక్ నొడల్ అధికారి డాక్టర్ రఘు , ఎపిడామాలజిస్ట్ వేణుగోపాల్,%వీఎజూ% చలపతిరావు , హెల్త్ సూపర్ వైజర్ మోక్షేశ్వర్ రామర్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భువనతేజ ,వైద్య సిబ్బంది ,సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్తిపాడు జనసేన ఇన్చార్జి తమ్మయ్య బాబుపై సస్పెన్షన్ వేటు

డాక్టర్ శ్వేత పట్ల అనుచితంగా ప్రవర్తించడం దురదృష్టకరమంటూ ప్రకటన విడుదల

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల తమ్మయ్య బాబుపై జనసేన పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై వరుపుల తమ్మయ్య బాబు దౌర్జన్యం చేసినట్టు తెలిసింది. ఓ వైద్యురాలితో ఆయన దురుసుగా ప్రవర్తించడాన్ని జనసేన అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. ప్రత్తిపాడు సీహెచ్ సీ ఘటనపై అందిన నివేదికలు, వివరణలను పరిగణనలోకి తీసుకుని తమ్మయ్య బాబును సస్పెండ్ చేసినట్టు జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రత్తిపాడు సీహెచ్ సీ వైద్యురాలు డాక్టర్ శ్వేత పట్ల అనుచితంగా ప్రవర్తించి, దుర్భాషలాడిన ఘటన దురదృష్టకరం అని ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా ఈ ఘటనపై జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు.

# రవన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం



## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి
## కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి
## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి బి.వెంకటస్వామి

కర్నూలు పల్లె వెలుగు ...న్యూడెమోక్రసీ తెలుగు రాష్ట్ర కార్యదర్శి రవన్న ఆశయ సాధన కోసం పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కర్నూల్ నగరంలో కామ్రేడ్ గోకారి, నీలం రామచంద్రయ్య కాలనీ నందు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభలు నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సభకు పీ డీ ఎస్ యూ నగర కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ చిన్న వయసులోనే తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాలకు ఆకర్షితుడై తాను చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని అన్నారు, సమాజంలో దోపిడీ, పీడన,అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించాడని కొనియాడారు. గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిజనులకు,దళిత బహుజనలకు రవన్నగా మరి వారికి ఆత్మస్థైర్యం నేర్పాదని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం,దున్నేవానికే భూమి నినాదం ఉద్యమానికి వెన్నెముకలా పనిచేశాడని అన్నారు. వేలాది ఎకరాల పోడుభూములను పేదలకు పంచిపెట్టారని, నిలవ నీడ లేని నిరుపేదలకు పోడు కొట్టించి గ్రామాలను నిర్మించాడని అన్నారు. నేడు కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ కాసాయికరణ చేస్తుందని అన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు ,బడా కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని, ప్రజా హక్కులను కూనీ చేస్తూ కార్పొరేట్ అనుకూల చట్టాలను అమలు చేస్తుందని



పేర్కొన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, దీపం పథకం అమలు కాలేదని అన్నారు. నేడు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ వ్యవస్థకు తొత్తుగా మారిందని అన్నారు. జిల్లాలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని వారికి మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. కామ్రేడ్ రవన్న ఆశయ సాధన కోసం బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని ఈ సందర్భంగా కొనియాడారు. మతోన్మాద వ్యతిరేక పోరాటమే రవన్న కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మౌలాభి, ఎల్లమ్మ, పట్టణ పేదల సంఘం నాయకులు రాజు, బ్రహ్మయ్య, నాగేంద్ర, చిన్నబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామికి శాంతికళ్యాణం



నంద్యాల ప్రతినిధి. మార్చి 09 .పల్లె వెలుగు నంద్యాల కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కళ్యాణమండపం ఆలయం లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సీతా రాముల వారి ఆలయాలలో నూతన ద్వారా బంధం ప్రారంభోత్సవం సందర్భంగా కుంభాభిషేకం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాంతికళ్యాణం శ్రీరాముల వారి కళ్యాణం ఏకకాలంలో నిర్వహించడం జరిగింది దాతలు



పాలూరు రవికుమార్ శ్రీ లక్ష్మీ దంపతులు ఆర్వేటి రాజారత్నం లక్ష్మీ కుమారి దంపతులు సహకారంతో వైభవంగా నిర్వహించడం జరిగినది బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణమండపం అధ్యక్షులు కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నారాయణ శ్రీనివాస్ కుమార్ పాలూరు ప్రవీణ్ దుద్యాల సురేష్ బాబు ఎన్ నరసింహారావు,



కశెట్టి చంద్ర శేఖర్ దాసు, లగిశెట్టి సురేష్ తదితరులుపాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆలయం పూజారి ఈశ్వర లిఖిలేష్ శర్మని నీటిపారుదల శాఖ ఇంజనీర్ శేషు బాబు ని పట్టు వస్త్రాలు ఇచ్చి సన్మానించడం జరిగినది .ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు ప్రత్యేకంగా పాల్గొనడం జరిగినది.700 మందికి పైగా భక్తాధులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

## -విజేతలు రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా జట్టులో పాల్గొంటారు
## -చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో,జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి నిర్వహణలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో 17 సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రామకృష్ణ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు,కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు.డాక్టర్ రవికృష్ణ,ప్రగతి రెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు



ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి మామిళ్ళ నాగరాజు, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత, చెస్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణ చక్రవర్తి,వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు,శివుడు, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 .పల్లె వెలుగు నంద్యాల్ జిల్లా అధ్యక్షులుగా రవీంద్రనాథ్, టౌన్ అధ్యక్షులుగా బాల చంద్రుడు ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షులు దండే దస్తగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై కమిటీలను అధికారికంగా ప్రకటించిన ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్య రాజు ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ, నంద్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని ఏకగ్రీవంగా, అధికారికంగా ఎన్నుకోవడం జరిగిందని రాయలసీమ రీజియన్ ఏ.పీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్య రాజు కమిటీలను అధికారికంగా ప్రకటించడం జరిగిందని, నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రైవేటు పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా



రాష్ట్రస్థాయి నాయకత్వం అండగా ఉంటుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రవేట్ పాఠశాలకు అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యరాజు తెలిపారు. నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా సాయి స్కూలు బత్తిన వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులుగా బాలాకాడమీ రవీంద్రనాథ్, జిల్లా కార్యదర్శిగా కే.ఆర్.ఆర్ స్కూల్ వాసుదేవారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజరావు, జిల్లా సహాయ కార్యదర్శిగా రాజనాల సుధాకర్ ని ఎన్నుకోవడం జరిగిందని అలాగే నంద్యాల పట్టణ గౌరవాధ్యక్షులుగా రసూల్ ఆజాద్, పట్టణ అధ్యక్షులుగా సమత బాలచంద్రుడు, కార్యదర్శిగా శ్రీనివాస పాండే, కోశాధికారిగా న్యామతుల్లా, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్ లను అధికారికంగా సుబ్రహ్మణ్య రాజు ప్రకటించడం జరిగింది. అప్స రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి అపూర్వ అనుభవమున్న దండే దస్తగిరి నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అప్స అధ్యక్షులు రమేష్ బాబు, తిరుపతి జిల్లా అప్సా కమిటీ మురళీమోహన్, రవి కిండర్ గార్టెన్ కరస్పాండెంట్ పదకండ్ల సుబ్రహ్మణ్యం, పిరమిడ్ స్కూల్ కరస్పాండెంట్ సాగర్ రెడ్డి, నారాయణ స్కూలు చంద్ర, సెయింట్ జాన్స్ స్కూలు టైటస్ విజయ్ కుమార్ తదితర కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

# బైరెడ్డి చొరవతో మందిర స్థల వివాదం పరిష్కారం



నందికొట్కూరు. మార్చి 09 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా మారుతి నగర్ లో ప్రార్థన మందిర స్థలం 39.66 సెంట్లు వివాదంలో ఎస్సీ మాదిగ కుటుంబాలు, బైబిల్ మిషన్ చెందిన వారితో మందిర స్థలం తమదే అంటూ ఒకరినొకరు గత కొన్ని ఏళ్లుగా గొడవలు పడుతూ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఘటనలు అనేకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బైరెడ్డి ఇరువర్గాలను తన గృహము వద్దకు పిలిపించుకొని ఇరువర్గాల అభిప్రాయాలను తెలుసుకొని ప్రార్థన స్థల మందిరం 39.66 సెంట్లలో హోలీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కి 10.సెంట్లు, బైబిల్ మిషన్ మందిరానికి 10 సెంట్లు, మిగతా ఖాళీ స్థలం కమ్యూనిటీ హాల్ కి సంబంధించిందిగా నిర్ణయించి సమస్యకు ఇరువు వర్గాలకు ఆమోద యోగ్యమైన స్థల వివాదాన్ని పరిష్కరించారు. దీంతో ఇరువర్గాలు గత కొన్ని సంవత్సరాలుగా నాయకుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి అలసిపోయామని, మా సమస్యను ఎంతో మంది రాజకీయ నాయకులకు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పరిష్కరించలేదని, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇరువర్గాల సమస్య పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఇరువర్గాల పెద్దమనుషులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.



# బిజెపి నాయకులు,బిజెపి పార్టీ నీ దూషించిన ఎస్. ఐ.పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

### డి. ఐ.జి.కి పిర్యాదు.
### రాష్ట బిజెపి అధిష్టానానికి,డి.జి. పి.దృష్టికి తీసుకొని వెళుతా.
### నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు.



నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కొందరు పోలీస్ అధికారులు వైసిపి నాయకుల కొమ్ముకాస్తున్నట్టు తెలుస్తోంది.మండలంలో వైసిపి కి చెందిన బలమైన వర్గం బిజెపి లో చేరడంతో మింగుడుపడని వైసిపి నాయకులు పోలీస్ అధికారులను ఉసిగొలిపినట్టు తెలుస్తోంది. పార్టీలో చేరిన వారిని కించపరిచేవిధంగా మాట్లాడుతూ,చివరకు పార్టీ లను దూషించే స్థాయికి కొందరు పోలీస్ అధికారులు ఉన్నారు.వైసిపి నాయకుల కోసం బిజెపి నాయకులను,బిజెపి పార్టీని ఓ ఎస్. ఐ .దూషించిన సంఘటన నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యా లూరు గ్రామంలో చోటుచేసుకుంది.ఈ సంఘటనపై నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు మీడియా తో మాట్లాడుతూ యాలూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఇటీవల బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే అన్నారు.మండలంలో వైసిపి నాయకులకు పెద్ద ఎదురుదెబ్బ తగలడంతో వైసిపి నాయకులకు దిక్కుతోచనీ పరిస్థితి ఎదురైందని అన్నారు.మండలంలోని కొందరి నాయకుల సూచనల మేరకు గోస్పాడు ఎస్. ఐ. యాలూరు గ్రామం లో ఇటీవల బిజెపి పార్టీలో చేరిన నాయకుల ఇల్లవద్దకు ఉదయాన్నే వెళ్లి బెల్ట్ షాపులు నడుపుతున్నారని వంకతో వారి ఇళ్లవద్ద నడి రోడ్డులో కించపరిచే విధంగా నాయకులను మాట్లాడుతూ,మహిళలు అని చూడకుండా పత్రికల్లో రాయని విధంగా ప్రవర్తించి,బిజెపి పార్టీని దూషించారని అన్నారు.సంఘటన విషయాన్ని నాయకులు తన దృష్టికి తీసుకొని వచ్చారని అభిరుచి మదు పేర్కొన్నారు.గ్రామంలో జరిగిన సంఘటనను విచారించిన తర్వాత జరిగిన విషయాన్ని డి. ఐ. జి.దృష్టికి తీసుకొని వెళ్లినట్లు ఆయన తెలిపారు.బిజెపిన్నాయకులను,మహిళలను కించపరిచే విధంగా మాట్లాడి,బిజెపి పార్టీ నీ దూషించిన గోస్పాడు ఎస్. ఐ.పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీస్ అధికారులు స్పందించకుంటే రాష్ట్ర బిజెపి అధిష్ఠానం,డి.జి. పి.దృష్టికి తీసుకొని వెళతానని పేర్కొన్నారు.పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.పోలీస్ శాఖ బిజెపి పార్టీ నాయకుల ను గౌరవంగా చూడాలని,ఎస్. ఐ.ప్రవర్తన మారాలని అన్నారు.

# పారిశుద్ధ్యంపై ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వొద్దు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు పల్లె వెలుగు నగరంలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వొద్దని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ధర్మపేట, స్టేడియం రహదారి, రాజ్ వీహార్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చేంత వరకు ఉండొద్దని, దృష్టికి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పూడికతీత పనులను రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా ప్రతి ఇంటి వద్ద చేపట్టాలని, ఇందులో జాప్యం తగదని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు, పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి





నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఇంఛార్జ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# గ్రామ సర్వేయర్లు సమస్యలు పరిష్కరించండి



విజయవాడ. మార్చి 09 . పల్లె వెలుగు విజయవాడ నగరంలోని ధర్నా చౌక్ లో ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్లు సంఘం నిర్వహించిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.నెల్లూరు జిల్లా నుండి గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మిద స్టేట్ కోఆర్డినేటర్ అంకయ్య , జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మీనంద ప్రసంగించారు.

# మహిళా సమాన హక్కుల కోసం ఉద్భవించండి

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 .పల్లె వెలుగు ):భారతదేశంలో మహిళలకు గౌరవంగా జీవించే హక్కు ఒకరిచ్చే బిక్షకాదు ఇది మన హక్కు అని అంతేకాక మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా అవి నిరుపయోగంగానే ఉంటున్నాయని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపీ మహిళా సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పి.దుర్గ భవాని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై దాడులు మానభంగాలు దౌర్జన్యాలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని శిక్షించడంలో విఫలమవుతున్నారని భారతదేశంలో స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన మహిళలకు మాత్రం స్వాతంత్రం రాలేదని ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు విద్యా వైద్యం ఉపాధి భద్రత మహిళా సంక్షేమం సాధికారత మొదలగు అంశాలపై ప్రపంచ దేశాలలో మహిళ అభివృద్ధి కోసం కృషి చేసేలా ఐక్యరాజ్యసమితి చేస్తుందని ఆమె అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల లో భాగంగా ఉచిత బస్సు హామీ అమలు ను కేవలం జిల్లా వరకు మాత్రమే పరిమితం చేయాలని చూస్తున్నదని కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేయడానికి సిద్ధమవుతుందని మహిళలను మోసం చేస్తే ముఖ్యమంత్రిగా తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.డాక్టర్ ఆరిఫా భాను మానసిక వైద్య ఆరోగ్య నిపుణురాలు. మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ప్రతి చిన్న విషయానికి కృంగిపోయి అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారని అలా కృంగిపోకుండా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని వాటి పరిష్కారం మార్గాల కోసం వైద్యులను సంప్రదిస్తే వాటికి పరిష్కారం దొరుకుతుందని అన్నారు.ప్రముఖ విద్యా సంస్థ కరస్పాండెంట్ పర్ల అలీమా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ప్రస్తుత కాలంలో కూడా అర్బన్ నిర్ధారణ పరీక్షల్లో బాలిక అని తేలితే భ్రూణ హత్యలకు కూడా పాల్పడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రస్తుతం సమాజంలో టీవీ సీరియల్స్, సెల్ ఫోన్స్ వచ్చి మనిషికి మనిషికి మధ్య దూరం పెంచిందన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా




సమితి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గ భవాని, ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు. డాక్టర్ ఆరిఫా భాను, ప్రముఖ విద్యా సంస్థల కరస్పాండెంట్ శ్రీమతి పర్ల అలీమా, ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ కార్మికుల నాయకురాలుసుశీలమ్మ. మున్సిపల్ పారిశుద్ధ కార్మికురాలు సరళమ్మ. సాలాంజనమ్మ.లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజిత, ఉపాధ్యక్షురాలు మూర్తుజాబి లక్ష్మీదేవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, గోస్పాడు మండల కార్యదర్శి జి హరినాథ్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, మరియు పెద్ద సంఖ్యల మహిళలు పాల్గొన్నారు.

# నంద్యాల కలెక్టరేట్లో ప్రజా వినతుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు ):ఈ నెల 10వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 10వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కర్రల లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా



కుప్పం పల్లె వెలుగు మార్చి 9 : చిత్తూరు జిల్లా కుప్పం మండ లంలోని కుప్పం నుండి కృష్ణగిరి జాతీయ రహదారి ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో నీలగిరి తైలం కర్రల లోడ్ తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. కుప్పం అటవీ శాఖ అధికారి జయశంకర్ ఆధ్వర్యం లో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. నీలగిరి తైలం కర్రలు మాత్రమే లారీలో ఉన్నట్లు వారి పరిశీలనలో తేలింది. లారీ మలుపులో అదుపుతప్పి బోల్తా పడినట్లు ఎఫ్ఆర్ఓ జయశంకర్ తెలిపారు. నీలగిరి తైలం వంటి కర్రలు పేపర్ మిల్లులకు తరలడం మామూలేనని ఆయన చెప్పారు.

# ఘనంగా రాయల్ సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి




నంద్యాల ప్రతినిధి. మార్చి 09 .పల్లె వెలుగు

కామ్రేడ్ రాయల్ సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతిని ఘనంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల్ సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న తొమ్మిదవ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం ఆవరణ నందు కామ్రేడ్ రాయల్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల్ సుభాష్ చంద్రబోస్ విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడై దళాలకు కమాండర్ గా పనిచేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. దాదాపు 48 సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితాన్ని గడుపుతూ నిరాడంబర జీవితంతో ఆదర్శ విప్లవ యోధుడిగా విప్లవ రాజకీయాలకు మార్గదర్శకత్వాన్ని వహిస్తూ పార్టీని విస్తరింప చేయడానికి విప్లవ శ్రేణులకు మార్గదర్శకత్వం వహిస్తూ ఎప్పటికప్పుడు విప్లవస్ఫూర్తిని ప్రేరేపిస్తూ విప్లవ శ్రేణులకు ఆదర్శ నాయకుడయ్యాడని ఆయన ప్రశంసించారు ప్రతిఘటన పోరాట సారథి విప్లవ యోధుడు అమరుడు రాయల్ సుభాష్ చంద్రబోస్ దేశంలో పీడిత ప్రజల విముక్తి కొరకు అడవులను కేంద్రంగా చేసుకొని ఆదివాసుల హక్కుల కొరకు వారికి మెరుగైన జీవన విధానం కొరకు అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించాడని ఆయన పేర్కొన్నారు నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు రిత పరితపించి మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన మరియు ప్రతిఘటన పోరాటాలకు మార్గదర్శకత్వం వహించాడని సమాజంలో అసమానతలు లేని సమ సమాజం కొరకు దోపిడీ పీడనల అంతం కొరకు పరితపించిన విప్లవ యోధుడని ఆయన చూపిన విప్లవస్ఫూర్తిని ఆదర్శాలను మనం ఆయన నుండి ప్రేరణ పొందాలని ఆయన చూపించిన ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తూ ప్రజలను మోసగిస్తుందని ఆయన ఆరోపించారు కామ్రేడ్ రవన్న ఆశయ సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సమయత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ వర్ధంతి సభలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ రాంబాబు అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నంద్యాల డివిజన్ సహాయ కార్యదర్శి డి ఫరూక్ ఉపాధ్యక్షులు కలాం భాష నాయకులు శంకరయ్య ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం డివిజన్ నాయకులు చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు పోరుబాటను విజయవంతం చేయండి

### ఫీజు పోరుబాట కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేలు



బనగానపల్లి మార్చి 9 పల్లె వెలుగు మార్చి 12న వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వైయస్సార్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రామ భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి తో పాటు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజెంద్రారెడ్డి హాజరై ఫీజు ఫోర్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీ ఇంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని మండిపడ్డారు. గత ఐదు త్రైమాసికాలుగా ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో పెట్టిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు కూటమి ప్రభుత్వము ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఫీజులు కట్టలేని విద్యార్థులను సంబంధిత యాజమాన్యాలు కాలేజీల నుంచి వెళ్లగొడుతున్నాయని దీనికి కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు గత విద్య సంవత్సరం 12,609 కోట్ల రూపాయలు విద్యా దీవెనకు ఖర్చు చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేద విద్యార్థులను సైతం ఇంజనీర్లను,డాక్టర్లను చేసిన ఘనత స్వర్గీయ వైయస్సార్ కే దక్కిందన్నారు. నా వైసీపీ ప్రభుత్వము విద్యా దీవెన, వసతి దీవెన పథకాలకు 18000 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయగా టోఫెల్ , బైజుస్ లాంటి ఆన్లైన్ కార్పొరేట్ చదువులు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని అన్నారు నాడు జగన్ హయం లో 8,000 వేల కోట్ల రూపాయలతో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసి మెడికల్ సీట్లను అడ్డుకుంటుందని అన్నారు ఇప్పటికయినా కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ ను వెంటనే కూటమి ప్రభుత్వం విడుదల చేయాలనే తలంపుతోనే అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఫీజు పోరుకు పిలుపునిచ్చారని తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# చలన చిత్ర పరిశ్రమలో ఆనాడే ఎన్నో అవార్డులు అందుకున్న చాగలమర్రి వాసి గాయని స్వర్ణలత









చాగలమర్రి. మార్చి 09 . .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో గాయని స్వర్ణలత కుమారుడు అనిల్ రాజు దాదాపుగా 75 చిత్రాల్లో డ్యాన్స్ మాస్టర్ గా పని చేశారు.పెద్ద పెద్ద హిట్లను సంపాదించారు.ఆదివారం సాయంత్రం అనిల్ రాజు ప్రొద్దుటూరు వెళ్తుండగా చాగలమర్రి హైవేలో తన మిత్రుడు వల్లంకొండు సాయి గుర్తొచ్చి ఫోన్ చేయగా తాను కలిసి తన తల్లి గాయని స్వర్ణలత గురుంచి అడిగి తెలుసుకున్నారు.అనిల్ రాజు మాట్లాడుతూ నేను తేజ దర్శకత్వంలో వచ్చిన జయం చిత్రంలో " రాను రాను అంటుందే చిన్నది" అనే పాటకు , " అత్తరు సాయబు మంచోడమ్మ ఉత్తరం రాసిండే " అనే పాటలకు డ్యాన్స్ మాష్టరుగా పని చేశానని తెలిపారు.అలాగే మా అన్న కూడా అప్పట్లో చాల సినిమాల్లో విలన్ గా నిటించారని మా అన్న పేరు ఆనంద్ రాజు గజ అని తెలిపారు.బాబా సినిమాలో విలన్ పాత్ర , సూర్యవంశం సినిమాలో విలన్ ఇలాంటి మరెన్నో చిత్రాల్లో నటించారని వెల్లడించారు.చాగలమర్రి గ్రామం నుంచి వెళ్తుంటే మా చిన్ననాటి తీపి గుర్తులు ఎన్నో ఉన్నాయని , అవి అన్నిటినీ మరవకుండ మరల గుర్తు చేసుకునేలా ఉండే మా చాగలమర్రి అని పేర్కొన్నారు.మా అమ్మ స్వర్ణలత మాకు దాదాపుగా 200 వందల ఎకరాల పొలం చాగలమర్రి గ్రామంలో ఆనాడు ఉండేదనీ భావోద్వేగంతో తెలిపారు.ఇపుడు అవి అన్నిటినీ వదులుకొని దూరంగా వెళ్ళి ఉంటున్నాము అని తెలిపారు.చాగలమర్రి వాసులు ప్రతి ఒక్కరూ ఆనందంగా , సుఖ సంతోషాలతో ప్రతి నిత్యం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అనిల్ రాజు తెలిపారు.



# రాయలసీమ సమగ్ర అభివృద్ధి

ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 9 రాయలసీమ సమగ్ర అభివృద్ధిపై ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక శారదా కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు రైతు సేవా సమితి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కడప జిల్లా చర్చా వేదిక కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం అవ్వడం జరిగింది. ఈ ఉమ్మడి జిల్లా చర్చా వేదిక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తోపాటు రైతు సేవాసమితి రమణ, సిపిఐ ఎంఎల్ ఇబరేషన్ బందల ఓబయా, ఆంధ్రప్రదేశ్ దళిత సంగం ఎల్లయ్య, ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నాయకుడు నాగేంద్ర, ఆటో కార్మిక సంఘం ప్రతినిధులు భాస్కర్ ,మహబూబ్ బాషా, రైతు సంఘాల సమన్వయకర్త వీరనారాయణ రెడ్డి , రైతులు సహదేవ రెడ్డి , రామాంజన రెడ్డి, శ్రీను, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎరుకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# స్మశాన వృత్తి దారుల సమస్యలపై చలో విజయవాడ.



### మార్చి 11 ఛలో కార్యక్రమంను జయప్రదం చేయండి.

బేతంచెర్ల మార్చి 9పల్లె వెలుగు స్మశాన వృత్తిదారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, 4వతరగతి ఉద్యోగులుగాగుర్తించాలని,స్మశాన వృత్తిదారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 11వతేదీ జరుగుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ సీనియర్ నాయకులు వై. ఎల్లయ్య,జి.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం స్మశాన వృత్తిదారుల సంఘం నాయకులు చిన్న మాధవకృష్ణ, బొల్లి మద్దిలేటిల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కంటే భయంకరమైన వ్యాధులు ప్రబలే స్మశానంలో, పనిచేసే వృత్తి దారులను ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. ప్రస్తుత సమాజంలో పాలకులు, భూస్వాములు,అధికారులు ఎవరు చనిపోయినా, స్మశాన వాటికలలో గుంతలు తీసి శవాలలను పూడ్చి పెట్టి లేదా కట్టెలు పేర్చి శవాలను కాల్చే కార్మికులను ఈ సమాజం గుర్తించకపోగా,చిన్న చూపు చూడడం చాలా దయనీయమైనదని,అందుకు పాలక ప్రభుత్వాలే కారణమన్నారు. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల జిల్లాలలోఉన్న స్మశాన వాటికలలో పనిచేసే వృత్తిదారులను ఊరి బయట నివాసం ఉండే పరిస్థితి చూస్తున్నాం అని అన్నారు.అయితే కరోనా కంటే భయంకరమైన వ్యాధులు ప్రబలే స్మశానంలో, ఆత్మీయ బంధువుల్లాగా శవాలను ఖననం చేసే కాటికాపర్లు, కళ్ళముందు మనతోపాటు తిరుగుతున్నా,వారిని సమాజంలో కనీసం మానవత్వంతో చూడడం లేదనివారన్నారు. అనుమానాస్పద శవాలను స్మశానంలో ఖననం లేదా పూడ్చి పెట్టి, ఏదైనా అనుమానంతో, రీపోస్టుమార్టం చేయాలంటే,నెలల తరబడి కుళ్ళిన శవాలను బయటకు తీసి,మరల కుళ్లి పోయిన శవాలు కంపు వాసన కొడుతున్న ఆశవాలను తిరిగి పూడ్చి పెడుతున్న పరిస్థితి ఆగమ్య గోచనమైన బతుకు స్మశాన వృత్తిదారులదే అని వారన్నారు. స్మశానాల వృత్తి దారులందరికీ ప్రమాద బీమా తో పాటు ఆరోగ్య బీమా కల్పించి 3 సెంట్ల స్థలము వారికి ఇచ్చి, ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలని వారన్నారు. ఈ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు 11వ తేదిన జరిగే చలో విజయవాడ కార్యక్రమం,అలాగే 12వ తేదీస్మశాన వృత్తి దారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయడానికి, స్మశాన వృత్తిదారులందరూ అధిక సంఖ్యలో కదలి ఆ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి మధు సుధాకర్, సిమెంటు నగర్ రామసుబ్బయ్య, అంబాపురం వెంకటేశ్వర్లు, బెల్లం మురళీకృష్ణ, గోపాల్, నాగేష్, రేవంత్ ,కార్తీక్ ,నాగరాజు, సిమెంట్ నగర్ యేసు రత్నం, రంగడు నాగమధు, పోల మధు, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# భానుముక్కల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ - సిఐ



**పాములపాడు మార్చి 9 పల్లె వెలుగు** ఆత్మకూరు డి.ఎస్.పి-ఆర్.రామంజి నాయక్ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు ల ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బందితో కలిసి పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ ఈ రోజు తెల్లవారుజామున పాములపాడు మండలంలోని,భానుముక్కల గ్రామము నందు ఇంతకు మునుపు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ముద్దాయిల ఇండ్లను, ట్రబుల్ మంగర్స్ ఇండ్లను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖిలలో రికార్డులు లేని 11 ద్విచక్ర వాహనములను మరియు ఒక ఆటోను సీజ్ చేయడం జరిగిందన్నారు.అనంతరం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆత్మకూరు రూరల్ సి.ఐ- సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ- సురేష్ బాబు లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల కారణంగా తమ ఆప్తులను కోల్పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఆటోలు అధిక లోడుతో అతివేగంగా, అజాగ్రత్తగా వెళ్లవద్దని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. కొత్త "ఈ- చలానాలు" పై అవగాహన కలిగించి, ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, ఇన్సూరెన్సు కలిగి ఉండాలని, గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత సెల్ ఫోన్ కు అడిక్ట్ అయ్యారని, సెల్ ఫోన్ ప్రభావం భవిష్యత్తును నాశనం చేస్తుందని చెప్పిన పెద్దల మాట విని, యువత చదువుపై శ్రద్ధ వహించి, బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. బాలికలపై,మహిళలపై జరిగే వేధింపులను



నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లైతే కేసులు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరుతుందని, ఏదేని సమాచారం ఉన్న పోలీసులకు తెలపాలని కోరారు. అక్రమ సంబంధాలు ఇరువైపులా కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, భార్యాభర్తల బంధం గొప్పదని, అనవసరంగా కొంతమంది జీవితాలను పాడుచేసుకుంటున్నారని, మట్కా, ఆన్లైన్ గేమింగ్, పేకాటకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ లో వచ్చే లింకులను, మెసేజ్ లను నమ్మి ఆన్లైన్ మోసాలకు గురికావద్దని, ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిన వెంటనే 1930 కు కాల్ చేసి, తెలియజేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైటర్ ఎం.వి.రమణ, హెడ్ కానిస్టేబుల్ లు రామేశ్వరరావు, షేక్షావలి, కానిస్టేబుళ్లు టవేశ్వర్, జె.యాగంటి, శివ, పవన్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిఫ్రెష్ఓ హోటల్ అండ్ ప్లే సెంటర్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . పల్లె వెలుగు )**:నంద్యాల స్థానిక నందమూరి నగర్ పోయే రోడ్డులో శంకర్ పెట్రోల్ బంకు పక్కన నూతనంగా కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన రిఫ్రెష్ఓ వెజ్ అండ్ నాన్ వెజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ హోటల్ అండ్ ప్లే సెంటర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రస్తుత బిజీ లైఫ్ లో యువతకు , ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఎంతో అవసరం , అలాంటి వారికి ఉల్లాసాన్ని ఇచ్చే ప్రదేశం రిఫ్రెష్ఓ హోటల్ అండ్ ప్లే సెంటర్ అని తెలిపారు .. అలాగే వీరి దగ్గర నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారం అందించడం అలాగే ఆటలాడుకోవడానికి మినీ స్టేడియం కలదని తెలిపారు ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అనంతరం హోటల్ నిర్వాహకులు కె.నరసింహుడు , వేణుగోపాల్ రెడ్డి లను ఎన్ఎండి ఫిరోజ్ అభినందించారు ... ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , బుగ్గ రాముడు , జాకీర్ , ఇలియాస్ , అక్రమ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు

## ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్.

**రుద్రవరం ప్రతినిధి మార్చి 9 పల్లె వెలుగు** మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించుకోవచ్చని ఆళ్లగడ్డ డివిజన్ ఇంచార్జ్ ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రత వలన మామిడి తోటలలో నీరు పెట్టే విధానము చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. మామిడి తోటలో పూత పిందె రాలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. నేలలో తేమశాతం అధికంగా ఉన్న తేమశాతం తక్కువగా ఉన్న పూత పిందె రాలడం జరుగుతుందన్నారు. మామిడి తోటలో కాలువల ద్వారా నీటి తడులను 6 రోజులకు ఒకసారి డ్రిప్పు ద్వారా అయితే 3 రోజులకు ఒకసారి మామిడి చెట్లకు నీరు పెట్టాలన్నారు. దీనితోపాటు పూత పిందే రాలుటకు తామర పురుగు వలన లేదా బూడిద తెగులు వల్ల లేదా తుడిమ ఆశించు పురుగు వలన లేదా సూక్ష్మ దాతు పోషక లోపాల వల్ల కూడా జరుగుతుందన్నారు. తేనే మంచు పురుగు నివారణకు మీదా



క్లోఫీడ్, 0.3 మిల్లీలీటర్లు వాడాలన్నారు. మరియు ప్రే ప్రోనిక్, 0.5 మీకి కలిపి వాడాలన్నారు. బూడిద తెగులుకు డ్రై నో కాప్, మెట్రో ఫైల్, 0.5 మిల్లి గ్రాములు లేదా మైక్రో బ్యాట్ నిల్ 1 గ్రా లేదా హే టాక్స్, కొనోజోల్ 1.5 చొప్పున వాడాలన్నారు. మొదలైన మందులను వాడటం వలన మామిడి



లో పూత పిందె రాలకుండా నివారించుకోవచ్చు అన్నారు. రైతులకు ఏమైనా సూచనలు సలహాలు కావాలంటే ఈ నెంబర్ కు 7995087024 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

# తిరిగి సొంతగూటికి చేరిన వైఎసార్సీపీ కౌన్సిలర్లు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 9** ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ కౌన్సిలర్లను అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి గారు ప్రలోభాలకు గురి చేసి టిడిపి లోకి చేర్చుకోవటం జరిగింది. తెలుగుదేశం పార్టీ యొక్క తప్పుడు వాగ్దానాలను, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు పైన టిడిపి నాయకులకు వున్నా చిత్తశుద్ధి పై అవగాహన తెచ్చుకుని తెలుగుదేశం పార్టీ చేస్తున్న మోసాలను గ్రహించి తిరిగి వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో వైఎస్సార్సీపి లో చేరిన వార్డు కౌన్సెలర్లు అనిల్ , అరుణా , రాగుల శాంతి గారు.

# మూడు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ

## ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

## మార్చి 20న పోలింగ్

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేనకు 1, బీజేపీకి 1 ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన టీడీపీ... మిగిలిన 3 ఎమ్మెల్సీ స్థానాలకు నేడు అభ్యర్థులను ప్రకటించింది. బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడులను టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ కాగా, ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు.

శ్రీకాకుళంకు చెందిన కావలి గ్రీష్మ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె. ఇక, నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్ర మొదటి నుంచి పార్టీకి నమ్మకంగా సేవలందిస్తున్నారు. బీటీ నాయుడు కర్నూలు జిల్లా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత.కాగా, జనసేన నుంచి నాగబాబు ఎమ్మెల్సీ అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆయన ఇటీవలే నామినేషన్ కూడా వేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి "పేదలకు వరం"

## 90 లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద

## రూ.65.54 లక్షల విలువైన చెక్కులు పంపిణీ

## లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు చీఫ్ బ్యూరో,మార్చి 9 9: పల్లె వెలుగు.** అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పార్టీ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు రూ.65.54 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్భందువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని మొదటి విడతలో 161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారన్నారు.ఈ తొలి విడతలో సీఎంఆర్ఎఫ్, దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, మున్సిపల్ శాఖలలోని సేవలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు. నియోజవర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని ఉపోద్ఘాటించారు.



# టూ టౌన్ సీఐ యుగంధర్ చేతుల మీదుగా దివ్యాంగుల చట్టం 2016 పుస్తకం ఆవిష్కరణ



**పొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 9** ఈరోజు ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ యుగంధర్ గారి చేతుల మీదుగా దివ్యంగుల చట్టం 2016 పుస్తకం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ షఫీ చెన్నకేశవరెడ్డి దివ్యాంగులు పాల్గొన్నారు

# భారతీయ కిసాన్ సన్ ఆవిర్భావ వారోత్సవాలు



**రాజుపాలెం మండలం పల్లె వెలుగు.మార్చి : 9** భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా..వైఎస్ఆర్ జిల్లా వెంగళయపల్లె గ్రామం లో జిల్లా కార్యదర్శి న.సుబ్బారెడ్డి , జిల్లా కమిటి సభ్యులు తులసిరెడ్డి, రామకృష్ణా రెడ్డి , వేంకటేశ్వర రెడ్డిగారి ఆధ్వర్యం లో జరిగినది . ఈ కార్యక్రమములో గ్రామ రైతులు డి అంకిరెడ్డి జి జగన్నాథ్ రెడ్డి డి ఈశ్వర్ రెడ్డి జి చంద్రమోహన్ రెడ్డి సర్పంచ్ యు మునిరెడ్డి యు ఎల్లారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లగూడూరు గ్రామ ము లో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు గ్రామ సమస్యలనువిన్నవించుకున్నా ప్రజలు



**పాములపాడు మార్చి 9 పల్లె వెలుగు.-:** ఎర్రగూడూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఎర్రగూడూరు గ్రామంలో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొహిద్దిన్ భాష ,మండల తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ,నాగార్జున రెడ్డి,,నందికొట్కూరు తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి మల్లికార్జున,శివ గౌడ్,గట్టు లింగేశ్వర గౌడ్, కమలాకర్, శ్రీకాంత్ రెడ్డి, జగదీష్, సుబ్బారాయుడు, విశ్వనాథ్ , రమేష్ నాయక్,శ్రీనివాస గౌడ్, రాజేష్, ప్రసాద్,మల్లికార్జున, పురుషోత్తం,నాగార్జున, మద్దిలేటి,రాజు,కిరణ్, నవీన్, అర్జున్,సాయి సందీప్,మండల నాయకులు,ఎర్రగూడూరు నాయకులు తదిరులు పాల్గొన్నారు...!

# వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన- ఎమ్మెల్యే



**పాములపాడు మార్చి 9 పల్లె వెలుగు.-:** మండల పరిధిలోని ఎల్లగూడూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శివశంకర స్వామి వారి ఇంటిలోని వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ జయసూర్య మంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి మండల టిడిపి నాయకులు హరినాథ్ రెడ్డి రవీంద్రారెడ్డి శివశంకర్ స్వామి మరి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ఇందిరమ్మ బహుమతి ప్రధానం

**బనగానపల్లె మార్చి 9 పల్లె వెలుగు.** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడడం పట్ల ఆశ్చర్యానికి గురై విద్యార్థినిని బహుమతితో అభినందించారు ఈ సంఘటన మండలంలోని ఎనకండ్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఎనకండ్ల గ్రామంలో బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కస్బ విద్యార్థిని ఎస్ హుస్నా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఇంగ్లీషులో ప్రసంగించారు.ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఇంగ్లీషును ఇంత బాగా మాట్లాడటం చాలా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ విద్యార్థిని ప్రోత్సహిస్తూ బహుమతిని ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు ,గ్రామ ప్రజానీకం, విద్యార్థులు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు.



# మోహిని అలంకారంలో జగన్మోహనాకారుడు

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 9 పల్లె వెలుగు** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు (ఆదివారం) ఎగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి వారు మోహినీ అలంకార సన్నివేశంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం భస్మాసురుని సంహరించేందుకు అలనాడు శ్రీ మహావిష్ణువు జగన్మోహినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈశ్వరుని గురించి ఘోర తపస్సు చేసి తనను చంపేవాడు ముల్లోకాలలో ఎవరూ లేకుండా వరాలు పొంది తన చేతులు తనపై పెట్టుకుంటే తప్ప మరణం లేకుండా భస్మాసురుడు వరం పొందాడు. ముల్లోకాలలో దేవతలను ఇబ్బందులకు గురి చేస్తూ యజ్ఞ యాగాదులకు భంగం కలిగిస్తున్న భస్మాసురుడి బారి నుండి తమను కాపాడాలని దేవతలు వైకుంఠంలో శ్రీమహావిష్ణువును మొరపెట్టుకోగా శ్రీమహావిష్ణువు వారికి అభయమిచ్చి జగన్మోహినిగా అవతరించారు. భస్మాసురుడు జగన్మోహినిని చూసి మోహావేశంతో వెంటపడగా మోహిని రూపంలో ఉన్న మహావిష్ణువు భస్మాసురుడిని కవ్వించి తనతో నాట్యం చేయాలని షరతు పెట్టి చివరకు భస్మాసురులు అతని చేతులు తన తలపై పెట్టుకోగానే భస్మమైపోయాడు. అలా భస్మాసురుని పీడ నుండి రక్షించిన మహావిష్ణువు జగన్మోహినిగా ప్రసిద్ధిగాంచారు. ఈరోజు ఎగువ అహోబిలంలో మోహిని అలంకార సన్నివేశంలో ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకుని ఆనంద పరవశ్యంతో ముగ్ధులయ్యారు. శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారిని వేద పండితుల స్వర్ణ శేష వాహనంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవ ఉభయ దారులుగా ఆనవాయితి ప్రకారం రెవెన్యూ శాఖ వారు పాల్గొన్నారు రేవుని సిబ్బంది వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆడవీధులలో ఊరేగింపు నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని గోవింద నామస్మరణలు చేశారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ఎస్ఐ హరిప్రసాద్ తో కలిసి ఎగువ దిగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలను గురించి ఆరా తీశారు బందోబస్తు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకూడదని బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని పోలీసు అధికారులకు సిబ్బందికి డిఎస్పి ప్రమోద్ తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అందులో పోలీసుల పాత్ర ముఖ్యమైనదని డిఎస్పి వారికి తెలిపారు అనంతరం స్వామివార్లను దర్శించుకున్నారు



# పల్లకీ ఉత్సవం



**శ్రీశైలం మార్చి 9 పల్లె వెలుగు** లోకకల్యాణంకోసం దేవస్థానం (09.03.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం మార్చి 9 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ( 09.03.2025) శ్రీ చంద్రకళానిలయం, జనగాం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయనృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయక గద్య, మూషికవాహన, నమోనమో నటరాజ, సంధ్యా తాండవం, నమ:శివాయతే తదితర గీతాలకు అమూల్య, హారిక, నిత్యశ్రీ, ఆశ్రిత, మనోజ్ఞ, ప్రజ్ఞ్య, సహస్ర, మణిశ్రీ, ప్రవస్తి, కారుణ్య, శ్రీనిధి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.












## దైవదర్శనం కోసం వెళ్లి వస్తూ మృత్యు ఒడిలోకి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 9 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు సమాచారం తెలియగానే ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యతతో బహుజన రాజ్యాధికారమే మా లక్ష్యం

## కుల సంఘాల ఐక్య వేదిక సమావేశం లో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల అభివాదం

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 9 పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు ఈ సమావేశంలో పొరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యం లోజరిగింది ముఖ్య అతిథులు గా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజాధికారం వస్తుందని అన్ని విధాల నష్టపోయాము రాజకీయపరంగా ఉద్యోగ పరంగా కార్పొరేషన్ బ్యాంకులిచ్చే లోన్ల విషయంలో కూడా అగ్రవర్ణాలు మనల్ని వెనుకకు నెట్టు వేయడం జరిగింది అందుకే సామాజిక కుల సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహించడం జరిగింది అని అన్నారు అన్ని కులాలను ఐక్యం చేసి పోరాటానికి సిద్ధం కావాలని ఈ సమావేశం పరచడం అభినందనీయమని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ కుమ్మరి . అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న కుల సంఘాల నాయకులు రఘు ముదిరాజ్ పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య మున్నూరు కాపు రాణా ప్రతాప్. పేరుక సంఘం వక్కల నర్సయ్య పెట్టెం మల్లికార్జున్. యాదవ సంఘం మద్రి గట్టయ్య సింగర బోయిన సమ్మయ్య యాదవ్. ఏల్పుల బుచ్చన్న యాదవ్. ముస్లిం నాయకులు ఎండి యాసిన్. లంబాడీ సంఘం బాలాజీ నాయక్. మాదిగ సంఘం నుండి దూ డపాక రాజేందర్ వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్ కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గిరిజనులకు పౌష్టికాహార వస్తువులను అందజేసిన ఐటీడీఏ



**మహానంది,మార్చి 9 పల్లె వెలుగు:-** మహానంది మండలంలో ఆదివారం గిరిజనులకు ఐపిడిఏ పోషక ఆహార వస్తువులను అందజేశారు.మహానంది చెంచుగూడెం లోని 61 కుటుంబాలకు, ఆంజనేయ కొట్టాలలో 64 కుటుంబాలకు మరియు ఆర్ఎస్ గాజులపల్లి 86 కుటుంబాలకు మొత్తం 211 కుటుంబాలకు 2000 రూపాయలు విలువ చేసే వస్తువులను అందజేసినట్లు తెలిపిన ఐటీడీఏ కోఆర్డినేషన్ ఉషారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**కేసముద్రం, మార్చి 09 పల్లె వెలుగు** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో మాధవపెద్ది ఉపేందర్ రెడ్డి, పెనుగొండ యువజన సంఘం సహకారంతో ఆదివారం మండలంలోని పెనుగొండ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ కోశాధికారి మాధవపెద్ది వెంకట్ రెడ్డి తెలిపారు. రక్తదాన శిబిరంలో సేకరించిన 53 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ కు అందజేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన పెనుగొండ గ్రామ ప్రముఖులు, యువకులు, గ్రామ ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గొర్రె వెంకన్న, మాధవ పెద్ది ఉపేందర్ రెడ్డి, డా.హితేష్ కుమార్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్..

### 24 గంటల్లోనే దొంగతనం కేసును చేదించిన పట్టణ పోలీసులు.

### దొంగిలించబడ్డ సొమ్మును రికవరీ.

### సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.



**నందికొట్కూరు మార్చి10 పల్లె వెలుగు** దొంగతనం కేసు నమోదు అయిన 24 గంటల్లోనే వ్యక్తిని అరెస్టు చేయడమే కాకుండా దొంగిలించబడిన మొత్తం సొమ్మును రికవరీ చేయడం జరిగిందని అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోనే కురువ పేటకు చెందిన సాయి కొండ శ్రీనివాసులు తన ఇంట్లో ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న ఒక బంగారు గొలుసుతోపాటు,జత కమ్మలు, చంప చేరాలు, లాంగ్ చైన్ దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదు చేసినప్పుడు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా సీసీ కెమెరాలు ఆధారంగా దొంగను గుర్తించడం జరిగిందని, ఆదివారం రాబడిన సమాచారం మేరకు దొంగిలించబడిన సొమ్ముతో దొంగ అమ్మకానికి సమీప మార్కెట్ యార్డ్ సంచరిస్తుండగా పోలీసులను చూసి పారిపోవడంతో ఎస్ఐ సురేష్ తమ సిబ్బందితో వ్యక్తిని అదుపులోకి తీసుకోగా అతని చుక్క బొట్ల ప్రవీణ్ (20) హుసేనాపురం విలేజ్ ఓర్వకల్ మండల కు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది అన్నారు. పట్టుబడిన వ్యక్తి దొంగిలించబడిన సొమ్మును రికవరీ చేయడం జరిగిందని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపడం జరిగిందన్నారు. దొంగతనం కేసు చేదనలో క్రైమ్ పార్టీ సిబ్బందిని సిఐ అభినందించారు.

## మిత్రునికి రూ.30 వేల ఆర్థిక సహాయం.

**కేసముద్రం, మార్చి 09 పల్లె వెలుగు** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి ధన్నసరి గ్రామంలోని హైలెట్ యూత్ సభ్యుడు కొండ నాగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా తమవంతుగా రూ.30 వేలను తోటి యూత్ సభ్యుల సహకారంతో సేకరించిన ఆర్థిక సహాయన్ని ఆదివారం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొండ నాగయ్యకు ఎవరైనా దాతలు ఉంటే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని యూత్ సభ్యులు కోరారు.



## బిసి ఎస్సీ ఎస్టీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజకీయ పోరాటం చేయాలి.



**ములుగు జిల్లా ప్రతినిది పల్లె వెలుగు మార్చి 9**

కుల సంఘాల ఐక్య వేదిక సమావేశం లో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల అభివాదం ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు ఈ సమావేశ మ్ పొరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యం లోజరిగింది ముఖ్య అతిధులు గా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ కుమ్మరి . రఘు ముదిరాజ్ పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య మున్నూరు కాపు రాణా ప్రతాప్ పేరుక సంఘం వక్కల నర్సయ్య పెట్టెం మల్లికార్జున్ యాదవ సంఘం మద్రి గట్టయ్య సింగర బోయిన సమ్మయ్య యాదవ్ ఏల్పుల బుచ్చన్న యాదవ్ ముస్లిం నాయకులు ఎండి యాసిన్ లంబాడీ సంఘం బాలాజీ నాయక్ మాదిగ సంఘం నుండి దూ డపాక రాజేందర్ వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్ కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి సీతక్క విలేకరుల సమావేశం



## మధ్యప్రదేశ్ భోపాల్ లో ఏబీవీపీ నాయకుడు 14 ఏళ్ల మైనర్ బాలిక పై అత్యాచారం దోషులను శిక్షించాల్సిన బిజెపి ప్రభుత్వం వారికి రక్షణ కల్పిస్తుంది... మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి : మార్చి 9 పల్లె వెలుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు సందర్భంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరుగుతున్న వరుస ఘటనలపై ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కోటి ఆధ్వర్యంలో స్థానిక ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశానికి ముఖ్య అధితిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు సీతక్క మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగులపాటి రితీష్ రావు సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ,మన దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చర్యలు తీసుకోవడంలో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని, బిజెపి అనుబంధ సంఘమైన ఏబీవీపీ నాయకుడు మధ్యప్రదేశ్ భోపాల్ లో 14 ఏళ్ల మైనర్ బాలిక పైఅత్యాచారం చేయగా దోషులను శిక్షించాల్సిన ప్రభుత్వమే కాపాడుతూ వాళ్లకు రక్షణ కల్పిస్తుందని,మహిళ దినోత్సవం సందర్భంగా దేశంలో ఉన్న మహిళలకు తాను అండగా ఉంటానని, ఎన్ ఎస్ యు ఐ మొదలుపెట్టిన ఈ పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి-జక్కుల.రేవంత్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ నాయకులు మార్క అభినయ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాహుల్,గణేష్,శ్రీధర్, రాజ్ కుమార్, రేవంత్, ప్రవీణ్,వినయ్, చందు తదితరులు పాల్గొన్నారు..

# వెంకటాపురం గ్రామానికి కర్నూలు ఇస్కాన్ బృందం శ్రీనివాసులు మనోహర్ దాస్ దంపతులు మరియు జీవన్ దాస్ దంపతులు రాక !



గౌర నితాయ్ (కృష్ణ బలరాం ) విగ్రహాల ఊరేగింపు లో హరే కృష్ణ మంత్రం మారుమ్రోగింది. కృష్ణ బలరాములకు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల రాకతోదేవాది దేవుడైనటువంటి కృష్ణునికి భోగభారతి ,కీర్తన ,నృత్యం తో వెంకటాపురం గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన పోనుగేటి వెంకటరెడ్డి రాజేశ్వరి దంపతులను వారు శాలువాలతో పూలమాలలతో సన్మానించారు .

# వట్టి వాగుకు నీటి విడుదల... పరిశీలించిన మార్కెట్ చైర్మన్

కేసముద్రం, మార్చి 09 పల్లె వెలుగు రైతు కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డా.మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ ల ఆదేశాల మేరకు ఆదివారం ఎస్సారెస్పీ కాలువ నీటిని వట్టివాగులోకి స్థానిక రైతుల కోసం నీటిని విడుదల చేసినట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కనుకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు-ఎస్సై



పాములపాడు మార్చి 9 పల్లె వెలుగు -ఆత్మకూరు డిఎస్పి-ఆర్.రామంజి నాయక్ ఆదేశాల మేరకు ఆత్మకూరు రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో పాములపాడు, కంబాలపల్లె, రుద్రవరం, ఎర్రగూడూరు, గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పాములపాడు ఎస్సై- కె.సురేష్ బాబు, పోలీసు యంత్రాంగంతో పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ-కే.సురేష్ బాబు మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగిందన్నారు. పాములపాడు గ్రామ శివారు ప్రాంతంలో 2 ఓపెన్ డ్రింకింగ్ కేసులు గుర్తించడమైనదనిఅన్నారు. ఈ కార్యక్ర మంలో రైటర్ ఎం.వి. రమణ, పోలీస్ కానిస్టేబుల్ మౌలాలి, షేక్షావలి, యాగంటి, తదితరు పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు.

# డివిజన్ లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్.



కాప్రా పల్లె వెలుగు మార్చి 09: మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న పలు సమస్యపై కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో పర్యటించి వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, సెక్రటరీ దేవిరాజ్, ప్రభాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, బాలరాజు, బ్రహ్మాచారి, అనంత చారి, ఎం ఎస్ ఎన్ మూర్తి, శ్రీనివాస్, అంజయ్య గౌడ్, జయమ్మ, సుజాత, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమందడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా యం .ఈశ్వర్



## ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా యం.ఈశ్వర్ (వి6 వెలుగు) ప్రధాన కార్యదర్శిగా విట్ట చంద్రశేఖర్ రెడ్డి (నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులుగా సూరంపల్లి గోపి (ఆంధ్రప్రభ) గౌరవ సలహాదారు వెంకట్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సురేందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బండి రాజు (ఎలక్ట్రానిక్ మీడియా) ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కార్యదర్శి శివ కుమార్ చారి, కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గా వెంకటేష్ గౌడ్, రామ్ నరేష్, బాజ శేఖర్, గడ్డమీది రాజు, సంజపాగా అశోక్, మన్నెం, కృష్ణ, మహేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల భద్రతలకు భరోసాగా తన సొంత డబ్బులతో జర్నలిస్టులకు ప్రీమియం కట్టిస్తానని హామీ ఇచ్చారు. నూతన కమిటీ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రేవల్లి మండల అధ్యక్షునికి
# మాజీ మంత్రి పరామర్శ

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి జిల్లా, రేవల్లి మండల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నేత రఘురామరావ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో మెరగైన చికిత్స తీసుకుంటున్నాడు. ఇట్టి విషయం తెలుసుకొన్న, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హుటా హుటిన, ఓమిని హాస్పిటల్ (కూకట్ పల్లి) రఘు రామారావు ని చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.



**ఆదివారం ములుగు జిల్లా కేంద్రం లోని పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో ప్రారంభోత్సవం చేశారు.**



## వివాహ వేడుక శుభకార్యము లో పాల్గొన్న అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి ఎన్.రాజశేఖర్ రెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అడ్డాకుల మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు %a% బిఆర్ఎస్ అడ్డాకుల టౌన్ యూత్ ప్రెసిడెంట్ యం.మహేష్ యాదవ్ సోదరుడు వివాహ కార్యాక్రమంలో పవన్ కుమార్ యాదవ్ - హరిత ల వివాహ మహొత్సవ వేడుక శుభకార్యానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపిన అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి దంపతులు.

ఈ వివాహ వేడుక కార్యక్రమంలో మూసాపేట మాజీ జెడ్పిటీసి ఇంద్రయ్య సాగర్, అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, రాజు గౌడ్, అడ్డాకుల మండల బారాస పార్టీ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కో-ఆప్షన్ ఖాజా గోరి, జడ్పీ మాజీ కో-ఆప్షన్ పొన్నకల్ మహిమూద్, మాజీ ప్రజా ప్రతినిధులు చంద్రయ్య సాగర్, శ్రీకాంత్, ఆంజనేయులు సాగర్, నాయకులు శ్రీనివాసులు, యుగంధర్ రెడ్డి, గట్టు తిమ్మన్న, రఫీ, కావలి నాగరాజు, జాజాల రాజేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భీమ్ రెడ్డి,చక్రధర్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జహంగీర్ గోరి, రమేష్, ఆయా గ్రామాల నాయకులు, యువ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల పేరుతో ఎవరైనా సరే బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు తెలియజేయాలి

చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదు రహదారుల వెంబడి లారీలు ఆపిన... డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తుల గురించి ఫిర్యాదు చేస్తే..కేసులు నమోదు చేస్తాం బాపట్ల పట్టణ టౌన్ సీఐ రాంబాబు...

# కార్పొరేటర్ డివిజన్ లో పర్యటన

మల్కాజ్గిరి పల్లె వెలుగు మార్చి 09: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో కాలనీవాసుల పిలుపుమేరకు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పెండింగ్లో ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేయాలని శానిటేషన్ క్లీనింగ్ తదితర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ ఇంచార్జ్ మనీషా, కాంగ్రెస్ నాయకులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, కిషోర్, రాము, కాలనీవాసులు కృష్ణ, దేవదానము, పాండు, భాస్కర్, బాలచందర్, బాల చారి, శ్యాంసుందర్, గౌస్, సత్తిరెడ్డి, సుబ్బారావు, కృష్ణ, చారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



# స్వర్ణోత్సవ సభలో శ్యాం సుందర్ పుస్తకావిష్కరణ



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ధర్మ పీఠం స్వర్ణోత్సవం సభలో, వనపర్తి పట్టణానికి చెందిన డా.బైరోజు శ్యాం సుందర్ పరిశోధనా గ్రంధాన్ని మాజీ శాసనసభ సభాపతి, యంయల్ సి సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు. ఆదివారం హైదారాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సభలు జరిగాయి. ఈనాటి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 2015 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి పట్టాను పొందిన డా.శ్యాం సుందర్ సిద్ధాంత గ్రంధాన్ని ఆవిష్కరణ చేశారు. విశ్వకర్మ సంస్కృతి సాంప్రదాయానికి సంబంధించి సాహిత్యం ఎంతో ఉందని దానిపై మరిన్ని పరిశోధనలు రావాలని మధుసూదనాచారి సాహితీ వేత్తలను కోరారు. ఈనాటి కార్యక్రమంలో సభాపతి డా.త్రిమూర్తుల గౌరీ శంకర్, లాలుకోట వెంకటాచారి, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు డా.శ్యాం సుందర్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో సత్కరించారు. డా.శ్యాం సుందర్ ను సన్మానించడం పట్ల వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ప్రతినిధులు జనజ్వాల, బండారు శ్రీనివాస్, నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మదనాపురంలో కనీస సౌకర్యాలు కల్పించండి





## గతంలో రెండవ బాంబాయిగా ప్రసిద్ధి...నేడు కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి

## -బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వం రెండవ బొంబాయిగా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని, ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సులు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటివరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు, పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించాలి.





**జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయాలి.**

**రానున్న మహా మేడారం జాతరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 9 పల్లె వెలుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, క్రింది స్థాయి నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతి పనిని పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న పనితో పాటు జిల్లా స్థాయిలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులు నిత్యం పరిశీలించి నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉండటం పాటు, గోదావరి పరిహక ప్రాంతం 100 కిలోమీటర్లు ఉందని, పలు ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల నుండి చేపట్టిన పనులను నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రాణాలిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చిందని దానికి అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, సాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఐటీడీఏ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని చేపట్టనున్న పనులపై అధికారులు అంచనాలు తయారు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు రకాల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని, ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి తెలిపారు. వేసవి కాలం మూసే వరకు జిల్లాలోని పలు గ్రామాలకు పలు శాఖల ద్వారా చేపట్టిన పనులను రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మంచి నీటిని సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని, గ్రామాలలోని చెరువు కుంటలలో నీరు లేని సమయంలో వాటికి అవసరమైన మరమ్మతులను చేపట్టాలని, ప్రతి చెరువు కుంటను సాగునీరు, త్రాగునీరుకు అనుకూలంగా ఉండే విధంగా పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ సమావేశం లో ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ అండ్ బి, పి.ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, నేషనల్ హైవే, ఆర్ డ బ్లు ఎస్, ఇర్రిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి గోపాల్పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి నరసింహులు కు సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గోపాల్ పేట్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతము లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి పట్టణ కేంద్రంలో జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన జిల్లెల హనుమంత్ రెడ్డి కుమారుడు జిల్లెల నరేష్ కుమార్ రెడ్డి భగీరథ కాలనీలో నూతన గృహం నిర్మించుకున్నందుకు నూతన గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతము లో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. నూతన గృహం నిర్మించుకున్నందుకు నరేష్ రెడ్డికి చిన్నా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన, ఆశీర్వదించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి పట్టణం ఆరో వార్డు లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న మేనల్లుడు శేఖర్ %డ% పవిత్ర ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, గోపాల్ పేట్ మండల్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

## విద్య వ్యవస్థకి పెద్ద పీట వేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## -రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

పల్లె వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి జిల్లా జిఓ ఆర్టి నం 56 తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ, మరియు ఇబీసీ, లకు జీవితాన్ని మార్చేది. ఇది భారత రాజ్యాంగానికి అనుగుణంగా భారతీయులందరికీ సమానత్వ, స్వేచ్ఛ, మరియు సోదరభావానికి, పునాదిని సృష్టిస్తుంది. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్. పండిట్ నెహ్రూ, ఇందిరాగాంధీ కలలు గన్న భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో నెరవేరుతాయి. ప్రతి పాఠశాలకు 20 కోట్ల అడ్మినిస్ట్రేటివ్ మంజూరీతో 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు మా ప్రగాఢ ధన్యవాదాలు. 11 వేల కోట్లు. మంజూరు చేయడం చాలా సంతోషం డబ్బు కాదు, రక్తపాతం లేకుండా సంపూర్ణ విప్లవాన్ని తీసుకువచ్చే పథకం యొక్క ఉద్దేశ్యం. బడుగు బలహీనవర్గాల ప్రభుత్వంలో ఇంత పెద్ద మొత్తంలో 11 వేలు విడుదల చేయడం తెలంగాణ ప్రజలందరికీ యువత్ భారతదేశంలోనే తలమానికం అని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు.

# ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన ఏవేని సందేహాలు సమస్యల నివృత్తి కోసం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు మార్చి 09: ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన ఏవేని సందేహాలు సమస్యల నివృత్తి కోసం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకానికి సంబంధించిన ప్రశ్నలను పరిష్కరించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తుందని ప్రజలు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులకు సంబంధించిన విషయాలపై మార్గ నిర్దేశం పొందడానికి ఈ కాల్ సెంటర్ లోని ఫోన్ నెంబర్ 9492409781 లలో సంప్రదించగలరని కలెక్టర్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లా ప్రజలు గమనించి సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఛాంపియన్ గా అవతరించడంతో సర్వత్రా అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025ని గెలుచుకున్నందుకు కంగ్రాచ్యులేషన్స్ టీమిండియా అంటూ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకున్నారు.

# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం.

**మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.**
**మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.**
**వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం.**
**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందుచేత.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో: మార్చి 9 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల




క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37% మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడలేని విధంగా 21 వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రి తొ పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డిడబ్లూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల వరం ఇందిరమ్మ పథకం.



**సీతక్క కాలని గా నామకరణం చేసుకున్న లబ్ధిదారులు**
**ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు.**
**సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి9 పల్లె వెలుగు

ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం లోని గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఈ రోజు జిల్లా లో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్‌ను పరిశీలించి



తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు.

ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, తహశీలదార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.





# రామప్ప నుండి లక్నవరం కు లింకు కెనాల్ : మంత్రి సీతక్క

**రైతులు భూ సేకరణకు సహకరించాలి**
**కాల్వ క్రింద భూమి కోల్పోయిన రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తాం. మంత్రి సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 9 పల్లె వెలుగు

ఆదివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాల లో




వివిధ నీటి పారుదల కాలువల క్రింద భూమి కోల్పోయే రైతుల తో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తామని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని కోరినారు. రామప్ప, లక్నవరం లింక్ మెయిన్ కెనాల్ వలన జంగలపల్లి, కాశీందేవిపేట రైతుల భూములకు సాగునీరు అందడం తో పాటు లక్నవరం జలాశయం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని, రామచంద్రపురం ద్వారా వెళ్లే 1%=, 2=% డిస్ట్రిబ్యూషన్ కాలువల క్రింద రామచంద్రపురం, మల్లం పల్లి గ్రామాల లో వ్యవసాయ భూములకు సాగు నీరు అందుతుందని తద్వారా మెరుగైన దిగుబడి వస్తుందని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని మంత్రి కోరారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ అధికారులు, రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు



# రాజధాని పనులకు రైట్ రైట్!

**ఈ వారంలోనే కాంట్రాక్టర్లతో ఎల్‌వోఏ పూర్తి**
**నెలాఖరుకు పునఃప్రారంభం కానున్న పనులు**
**17న అసెంబ్లీ, హైకోర్టు పనులకు ఏజెన్సీల ఖరారు**



రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం దాదాపుగా ఖరారయింది. ఒకటి రెండు రోజుల్లో బిడ్ల పరిశీలనతో పాటు కాంట్రాక్టర్లతో లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ (ఎల్‌వోఏ) పూర్తవనుంది. ఆ ప్రక్రియ పూర్తయితే ఈ నెలాఖరు నాటికి పనులు పునఃప్రారంభం కానున్నాయి. వైసీపీ సర్కారు హయాంలో ఐదేళ్ల క్రితం ఆగిపోయిన పనులను కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించినట్లవుతుంది. పనుల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

**62 పనులకు టెండర్లు** అమరావతిలో 90 పనులు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వాటిలో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. అందుకోసం రూ.48వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. ఇప్పటికే రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు ఈ ఏడాది జనవరిలోనే సీఆర్డీఏ అధికారులు టెండర్లు పిలిచారు. ఫిబ్రవరిలోనే ఆ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమవుతాయని భావించినప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో జాప్యం జరిగింది. తాజాగా కోడ్ తొలగిపోవడంతో కాంట్రాక్టర్ల టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను అధికారులు పరిశీలించి ఏజెన్సీలను ఖరారు చేస్తున్నారు. వాటికి సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలపాల్సి ఉంది. ఆ వెంటనే కాంట్రాక్టర్లతో ఎల్‌వోఏ ప్రక్రియ పూర్తిచేస్తారు. ఈ నెలఖరుకల్లా కొన్ని పనులు, మిగిలినవి ఏప్రిల్‌లో ప్రారంభమవుతాయి. అయితే తాజా టెండర్లలో నాలుగు పనులకు ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదని అధికారులు చెబుతున్నారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల భవన సముదాయాల పనులకు పిలిచిన టెండర్లకు ఎవరూ స్పందించకపోవడంతో, మళ్లీ కొత్త టెండర్లు పిలిచేందుకు సిద్ధమవుతున్నారు.

**అంతర్గత రహదారుల్లో జోరు** రాజధాని నిర్మాణంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన పనుల్లోనూ కూటమి ప్రభుత్వం వేగం పెంచింది. అమరావతిలో అసంపూర్తిగా ఉండిపోయిన ఈ-2, ఈ-4, ఈ-5, ఈ-7 ఈ-11, ఈ-13, ఈ-15, ఎన్8, ఎన్13 రహదారుల నిర్మాణానికి రూ.2,903.76 కోట్లతో అమరావతి డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) ఫిబ్రవరి 15న బిడ్లను ఆహ్వానించింది. వాటి గడువు ఈ నెల 3తో ముగిసింది. అదేరోజున బిడ్లను పరిశీలించి అర్హులను నిర్ణయించాల్సి ఉండగా, కోడ్ కారణంగా ఆ ప్రక్రియ ఆగిపోయింది. కోడ్ ముగియడంతో ఆ పనులూ ఈ వారంలో ప్రారంభం కానున్నాయి.

**అసెంబ్లీ, హైకోర్టు టెండర్లకు 17వరకే గడువు** రాజధాని అమరావతి గుండెకాయగా ఉండే శాసనసభ, హైకోర్టు శాశ్వత భవనాల నిర్మాణ పనులకు ప్రభుత్వం వారం క్రితమే టెండర్లను ఆహ్వానించింది. రూ.1,816కోట్లతో చేపట్టనున్న ఈ పనులకు సంబంధించి టెండర్ల గడువు 17తో ముగియనుంది. అదేరోజు సాయంత్రం బిడ్లను తెరిచి ఏజెన్సీలను ఖరారు చేయనున్నారు. ఆ పనులు కూడా మార్చి మూడోవారం నుంచే పరుగులు పెట్టనున్నాయి. 2018లో టీడీపీ హయాంలో అసెంబ్లీ భవనానికి రూ.555కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయగా ఇప్పుడది రూ.768 కోట్లకు పెరిగిది. హైకోర్టు శాశ్వత భవనానికి అప్పట్లో రూ.860 కోట్ల వ్యయాన్ని అంచనా వేయగా, ఐదేళ్ల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు రూ.1,048 కోట్లకు చేరింది.

# అంచనాలకు భిన్నంగా లానినా

దేశవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయి. ఏటేటా నిపుణుల అంచనాలకు భిన్నంగా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడి వాతావరణం, రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది వేసవి మరింత వేడిగా ఉంటుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అయితే పెరుగుతున్న ఎండలు, వడగాడ్పులపై పసిఫిక్ మహాసముద్రంలో కొనసాగుతున్న 'లానినా' ప్రభావం ఉండబోదని నిపుణులు అంచనా వేస్తున్నారు. లానినాతో పసిఫిక్ మహాసముద్రంలో చల్లగా ఉండే ఉపరితల ఉష్ణోగ్రతల ప్రభావంతో దేశంలో వేసవి కొంత చల్లగా ఉంటుందన్న అంచనాలకు భిన్నంగా ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. సాధారణంకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు, తీవ్రమైన దీర్ఘకాల వేడి తరంగాలతో 1901 నుంచి ఇప్పటి వరకు ఈ ఏడాది ఫిబ్రవరి అత్యంత వేడి నెలగా నమోదైంది. ఈసారి వెచ్చని శీతాకాలం, తక్కువ వ్యవధిలో వసంతకాలం కొనసాగిందని ముంబై ఐఐటీ చెందిన సెంటర్‌ఫర్ క్లైమేట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ అర్పితా పేర్కొన్నారు.

**లానినా కాలపరిమితి స్వల్పమే: డబ్ల్యూఎంవో** సాధారణంగా లానినా ఉంటే చల్లని వాతావరణం, ఎల్‌నినో కొనసాగితే వేడి వాతావరణం నెలకొంటాయి. అయితే వాతావరణంలో మార్పుల ప్రభావంతో లానినా కొనసాగినా.. వేడి ప్రభావం కనిపిస్తుందని మరికొందరు నిపుణులు అభిప్రాయపడ్డారు. గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఏర్పడాల్సిన లానినా ఒకింత ఆలస్యంగా డిసెంబరులో వచ్చిందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో) పేర్కొంది. ప్రస్తుత లానినా కాలపరిమితి స్వల్పమేనని, వచ్చే నెలాఖరుకు పసిఫిక్ మహాసముద్రంలో తటస్థ పరిస్థితులు ఏర్పడతాయని తాజాగా వెల్లడించింది. కాగా, గతేడాది దేశంలో రోజుల తరబడి వడగాడ్పులు కొనసాగాయని నిపుణులు గుర్తుచేస్తున్నారు. గాంధీనగర్ ఐఐటీ ప్రొఫెసర్ విమల్ మిశ్రా మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావంతో గతనెల నుంచి దేశంలో వెచ్చని వాతావరణం చూస్తున్నామని, వచ్చే రెండు, మూడు నెలల్లో వడగాడ్పుల తీవ్రతను చవిచూస్తామని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న బలహీనమైన లానినా ఉపశమనం కలిగించకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

**ఆలమూరులో 40.3 డిగ్రీల ఉష్ణోగ్రత**

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఆదివారం నంద్యా ల జిల్లా ఆలమూరులో 40.3, కర్నూలు జిల్లా లద్దగిరిలో 39.6, కడప జిల్లా నల్లచెరువుపల్లిలో 39.4, శ్రీసత్యసాయి జిల్లా కుటగుల్ల, పెనుగొండలో 38.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని మండలాల్లో వడగాడ్పులు వీచాయి. సోమవారం అల్లూరి జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com